ప్రజాశక్తి

Vol. 2, no. 50

(Feb. 23, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 50

(Feb. 23, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 12 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 23—2—47 ఆదివారం [సంచిక 50

ఈ సంచికలో

ఢిల్లీలో కమ్యూనిస్టులకేసులు రద్దు చేసుకున్నారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

1946 లో విజయ దినోత్సవానికి వ్యతిరేకించి నందుకు అరెస్టు చేయబడిన వారిమీద, మునిసిపల్ కార్మికుల సమ్మె సందర్భంలో అరెస్టు చేయబడిన వారిమీదా మొత్తం 27 గురు కమ్యూనిస్టులపై గల కేసులను ఢిల్లీరాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించు కొన్నది.

బ్రిటిష్ ప్రకటన ప్రతిష్టంభన తొలగించదు

అస్సాంప్రధాని గోపీనాధ బార్డోలాయి ప్రకటన

గౌహతి, ఫిబ్రవరి, 21

అస్సాం ప్రధాని గోపీనాధ బార్డోలాయ్ బ్రిటిష్ ప్రకటనపై ఇలా అన్నారు.

"బ్రిటిష్ ప్రకటనను చదువుతూనే నాకు తోచినదేమంటే, భారత దేశంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకుచేసిన ఈప్రకటనద్వారా ప్రతిష్టంభన మరింత శాశ్వతంగా నిలిచి పోయేందుకే ఉపయోగపడుతుంది."

కాంగ్రెస్ వర్కింగు కమిటీ ఆలోచించి ఈవిషయమై స్పష్టంగా తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తారని అయన అన్నారు.

తేదీలకు బ్రిటిష్‌వారు కట్టుబడరు

నేషనల్ హెరాల్డు విమర్శ

లక్నో, ఫిబ్రవరి 21

నేషనల్ హెరాల్డు (కాంగ్రెస్) పత్రిక బ్రిటిష్‌ప్రకటనపై ఇలా వ్రాసింది :

" బ్రిటిష్ ప్రకటనలో చెప్పిన తేదీమార్పు లేనిదికాదు. ఇండియాను వదలిపెట్టిపోతా మనటం అర్థంకాదు. వారు వెళ్ళడమనేది 1948 జూన్ నాటికి భారతీయుల బలమెంతవుంది అనే విషయంమీద, అప్పటికి బ్రిటిష్‌వారి ఉద్దేశాలేమిటి అన్నదానిమీద ఆధారపడి వుంటుంది. ఎందుకంటే లార్డు బర్కెన్ హెడ్ చెప్పిన మాటలే దీనికి తార్కాణం: "బ్రిటిష్ వారెప్పటికి తేదీలకు దాసులుకారు."

అయితే దీనిని నిర్ణయించినందుకు సంతసిస్తూ ఆపత్రిక యింకా ఇలా వ్రాసింది,

లీగుసభ్యుల మాటేమిటి ?

"తాత్కాలిక ప్రభుత్వంలో లీగుసభ్యులు ఉండవచ్చా లేదన్న అంశంపై బ్రిటిష్‌ప్రకటన సమాధాన మివ్వడంలేదు. అందువల్ల బ్రిటన్ ఇంతవరకు చేసిన ప్రకటనలు, వాగ్దానాలు, గాలికి పోయినవి. వైస్రాయి చర్యలమీదగాని లీగు విమ్ముఖరిగా ఉన్నందుకుగాని పల్లెత్తు మాట అనలేదు.

"బ్రిటిష్ ప్రణాళికలో చెప్పినట్లు అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం గలదిగా రాజ్యాంగసభ ఉండాలని చెబుతున్నారు కాని, ఏపార్టీని సహకరించమని చెప్పకపోవడంలో రాజ్యాంగసభకు ఇబ్బంది ఏర్పడుతున్నది.

"ఈ బ్రిటిష్ ప్రకటనలో అధికారాన్ని ఎవరికి అప్పగిస్తారనే విషయంలో అతిప్రమాదకరమైన అస్పష్టత కనబడుతున్నది."

కాంగ్రెస్-లీగ్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

బ్రిటిష్ ప్రకటనలో భారతసమస్య తిరిగి కొత్తగా మొదలుపెట్టమన్న స్థితికివచ్చింది. రాజ్యాంగసభలో లీగు చేరకపోతే, ఆ సభ ఏమవుతుందో తెలేదు. తాత్కాలిక ప్రభుత్వంలో లీగుసభ్యులు ఉండాలా లేదాఅన్న అంశం తేలలేదు. అసలు ఇన్నిరోజుల సంప్రతింపులు, ఎన్నికలు, సభలు, సమావేశాలు, తీర్మానాలు, బ్రిటిష్ అవార్డులు అన్నీ, పోయితిరిగి మరొక కొత్తసమస్య. కొత్తపరిష్కార మార్గంఅంటూ బ్రిటన్ భారతదేశంపై వదలివేసింది.

బ్రిటిష్ ప్రకటనను చర్చించేందుకు తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్, లీగ్ సభ్యులు వేరువేరుగా చర్చలు కొనసాగించారు. చర్చలింకా సాగుతున్నవిగాని కార్యవర్గసమావేశాలు జరిగేవరకు ఏనిర్ణయమూ తేలదు. కాంగ్రెస్ వర్కింగుకమిటీ మార్చి 8 వ తేదీన సమావేశమవుతుంది. లీగువర్కింగు కమిటీ ఎప్పుడు సమావేశమవుతుందో ఇంకా ప్రకటించలేదు.

వేవెల్-నెహ్రూ మంతనాలు

ఈరోజు పండిత నెహ్రూ లార్డు వేవెల్‌ను కలుసుకొని సంప్రతించాడు.

ఈప్రకటనలో పైకికనిపించేంతదానికన్నా, ఎక్కువ సంతృప్తి చెందవలసిన అంశమేదీ లేదని కాంగ్రెస్‌వర్గాలలో అనుకుంటున్నారు. కాని కొంత ఉత్సాహం మాత్రం బాగా కనిపిస్తున్నది.

లార్డు మౌంట్ బాటన్ వేవెల్‌కన్నా ఎక్కువ అధికారాలతో వస్తాడని, తాత్కాలిక ప్రభుత్వాన్ని మరింత అధికారయుతంగా చూస్తాడని కొందరనుకుంటున్నారు.

వేవెల్ తొలగింపు

భేదాభిప్రాయాలే కారణమట

లండన్, ఫిబ్రవరి 21

భారతదేశ పాలనలో విషమ స్థితి ఏర్పడినప్పుడు దానినెలా పరిష్కరించాలన్న విషయంలో బ్రిటిష్ ప్రభుత్వానికీ వేవెల్‌కూ భేదాభిప్రాయాలు వచ్చాయి. అందువల్లనే అతనిని తొలగించారని నమ్మకమైన వార్తల వల్ల తెలుస్తున్నదని రాయిటర్ రాజకీయ విలేఖరి రాస్తున్నారు.

భారతదేశంలోని కొన్ని ప్రాంతాలపై బ్రిటన్ తన బాధ్యతను వదులుకోవాలని, అక్కడి బ్రిటిష్ ఆఫీసర్లను తొలగించాలని వేవెల్ కోరాడట.

అనవసరంగా నిరాశ చెందడమే నంటూ బ్రిటిష్ ప్రభుత్వం వేవెల్ కోర్కెను నిరాకరించింది. అదీకాక సివిల్ సర్వీసు ఉద్యోగులను కొత్తగా నియమించడంలేదు. ఉన్నవారు రిటైరవుతున్నారు. ఇందువల్ల భారత రాజకీయ పక్షాలనే ఇంతలోగా "ఏదో మీ భవిష్యత్తు మీరే నిర్ణయించుకోండి" అనాలని బ్రిటన్ అన్నదట.

అదేగాక లీగుసభ్యులు రాజ్యాంగసభలో చేరకుండా తాత్కాలిక ప్రభుత్వంలో ఉంచే కాంగ్రెసు రాజీనామా ఇస్తుందని నెహ్రూ వ్రాశారు. ఈ విషయంలో తీసుకోవలసిన చర్య గూర్చి వేవెల్‌కూ బ్రిటిష్ ప్రభుత్వానికీ భేదం వచ్చిందట.

వేవెల్ బహిరంగ ప్రకటన చేయడానికి ప్రభుత్వం అనుమతించాలని కామన్సులో వచ్చే సోమవారం కొందరు ప్రశ్నించదలచుకున్నారు.

కామన్సులో చర్చ

కామన్సులో అట్లీ ప్రకటనపై వచ్చేవారం చర్చ జరుగుతుంది. ప్రభువుల సభలో మంగళవారం చర్చ జరుగుతుంది. కన్సర్వేటివ్‌లకు మెజారిటీ ఉంది గనుక బ్రిటిష్ ప్రభుత్వంఓడిపోవచ్చును అయినా అందువల్ల తీవ్రమైన మార్పేమీ రాదు. అయినా కన్సర్వేటివ్‌లు అట్లీపై దెబ్బతీయాలని చూస్తున్నారు.

గాంధీజీ మౌనం

గాంధీజీకి అట్లీ ప్రకటనను చదివి వినిపించారు. కాని అయన ఈ విషయమై ఏమీ వ్యాఖ్యానించలేదు.

విద్యార్థి నాయకుని అరెస్టు

మద్రాసు, ఫిబ్రవరి 21

మద్రాసు విద్యార్థినాయకుడు పి. రామచంద్రన్‌ను నేడు జార్జిటౌనులో పోలీసులు ప్రజారక్షణచట్టం క్రింద అరెస్టుచేసి వేలూరుజైలుకు తీసుకుపోయారు.

బర్మా గవర్నరు కార్యవర్గం మార్పులు

రంగూన్, ఫిబ్రవరి 21

అంటి ఫాసిస్టు లీగుకు చెందిన మరి ముగ్గురు బర్మా మంత్రివర్గంలోకి చేర్చుకోబడ్డారు. లీగ్ కార్యదర్శి ఠాక్యాకీన్ (పోలీసు శాఖ), లీగ్ సుప్రీం కౌన్సిలు సభ్యుడు ఉబాచౌ (వార్తాశాఖ), బర్మా ముస్లింనాయకుడు అబ్దుల్ రజాక్ (విద్యా, ప్లానింగ్ శాఖలు) నూతనంగా మంత్రివర్గంలోకి తీసుకోబడ్డారు. ఇంతవరకు పోలీసు శాఖను నిర్వహిస్తున్న థాకిన్‌మ్యా ఫైనాన్సు శాఖను చూస్తారు. దానిని చూస్తున్న యూటిన్ టూట్ లండన్‌లో బర్మా హై కమీషనరుగా నియమించబడుతాడు.

మంత్రి వర్గంలోకి కమ్యూనిస్టుల్ని కూడా చేర్చాలని అంగ్‌సాన్ ప్రయత్నించాడు కాని. కమ్యూనిస్టులు ప్రభుత్వంలో చేరే ముందు పౌరసత్వపు హక్కులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంలో వున్న విప్లవ వ్యతిరేకులను పంపివెయ్యాలి. కమ్యూనిస్టు పార్టీకి అంటి ఫాసిస్టు లీగుతో సమానంగా మంత్రి స్థానాలు ఇవ్వాలని కోరారు. ఎర్రజెండా కమ్యూనిస్టులపైనిషేధం తొలగించాలన్నారు. కాని, అంటి ఫాసిస్టు లీగ్‌నాయకులు సమ్మతించక పోవడంచేత సంధి కుదరలేదు.

దోబామా పార్టీ ఎన్నికలలో పాల్గొనదు

బర్మా ఎన్నికలు న్యాయంగా జరగవు గనక వాటిలో పాల్గొనమని దోబామా (బర్మా బర్మీయులకే) పార్టీ ఒక తీర్మానం చేసింది.

భారతీయులకు వోటుహక్కు

బర్మా ప్రభుత్వ ఉపాధ్యక్షుడు అంగ్‌సాన్ భారతీయులు తమ వోటు హక్కును గురించి అదుర్దాపడవద్దంటూ ఒక ప్రకటన చేశాడు. రాబోయే రాజ్యాంగసభ ఎన్నికలు బ్రిటిష్ శ్వేతపత్ర నిర్ణయాలప్రకారం జరగవలసి వున్నా,ఎన్నికలపద్ధతిని రాజ్యాంగసభసరిదిద్ది వోటుఅర్హత అందరికీ కలిగిస్తుందనిచెప్పారు.

కోయంబత్తూరు సమ్మె ముగిసింది

మద్రాసు, ఫిబ్రవరి 21

బోనసు విషయమై ప్రధాని నిర్ణయానికి మిల్లు యజమానులూ, కార్మికులూ కూడా అంగీకరిస్తామని వొప్పుకోవడంవలన కోయంబత్తూరు బట్టలమిల్లులలో 12 వ తేదీనుండి జరుగుతూన్న సమ్మె అంతమయింది, సమ్మె సందర్భంలో అరెస్టుచేయబడిన వారందరినీ విడిచిపెట్టడానికి, కోయంబత్తూరులో నిషేధాజ్ఞలు రద్దుచేయడానికి ప్రభుత్వం ఆజ్ఞలను జారీచేసిందని యూనియన్ కార్యదర్శి ప్రకటించారు.

సమ్మె జరగటానికి యజమానులే కారణం

తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడార్ సమ్మె ముగిసినందుకు ఉత్సాహాన్ని తెలుపుతూ ఒక ప్రకటనచేశాడు. దానిలో ఆయన "జనవరిలో నేనూ, ప్రధానీ మిల్లుయజమానులను కలుసుకొన్నప్పుడు ఈ షరతులకే వారు అంగీకరించివుంటే సమ్మె రాకపోయి వుండేది. కాని, మిల్లు యజమానులు మహాపెంకెతనముగా నిరాకరించారు" అని చెప్పారు.

రైల్వే చార్జీలను తగ్గించాలి

ఆంధ్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ప్రకటన

బెజవాడ, ఫిబ్రవరి 21

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఇలా ప్రకటిస్తుంది.

రైల్వేఛార్జీలు రూపాయి 1 కి 0-1-0 చొప్పున, ఆహారధాన్యాలపైతేరుకు ఒకపైసా, గుడ్డలపై గజానికి ఒకపైసా చొప్పున రవాణారేట్లు హెచ్చుచేయబడతాయని రైల్వేట్రాన్స్‌పోర్టు సభ్యుడు జాన్‌మత్తయిగారు కేంద్ర శాసనసభలో 1947-48 సంవత్సరపు రైల్వే బడ్జెటును ప్రవేశ పెడుతూ చెప్పాడు. ప్రయాణచార్జీల హెచ్చింపులను మార్చి 1 కి అమలుజరపాలని, రవాణారేట్ల హెచ్చింపులు ఏప్రిల్ 1కి అమలుజరపాలనికూడా చెప్పాడు.

దీనికి వీరు చెప్పినకారణం యేమిటంటే, కార్మికుల కివ్వవలసిన యింటెరిమ్‌నివారణ, కరువుభత్యం, చవుకడిపోలమీద అవుతున్న ఖర్చు మొదలగువాటితోటి వారి జీతాలబిల్లు 85 కోట్లుదాకా పెరిగింది. ఇంత పెద్దఖర్చు భరిస్తూ, డిప్రీసియేషన్ ఫండు, వడ్డీలు వగైరాలకు యివ్వాలంటే 10½ కోట్లు యింకా అదనంగా కావలసివచ్చిందని. దీని కొరకు ప్రయాణపు ఛార్జీలు, రేట్లు హెచ్చుచేయవలసివచ్చిందన్నారు. ముందుప్రకటించబడనున్న జీతాల కమిషన్ సిఫార్సులననుసరించి కార్మికుల జీతాలు హెచ్చుచేయవలసివస్తే, దానికి కావలసిన డబ్బు కొరకు కొత్త సూచనలను శాసనసభముందు పెట్టవలసియున్నది. వాటిని శాసనసభ ఆమోదించాలని అన్నారు. దీని అర్థం ఇపుడు హెచ్చుచేయబడిన రైల్వే ఛార్జీలు, రేట్లు మరింత హెచ్చుచెయ్యబడుతయ్యని యీ హెచ్చింపులు ప్రజలను ఆర్థికంగా మరింత అధ్వాన్నస్థితికి దింపుతాయి. లోగడ1940 లో 1-0-0 కి 0-1-0 చొప్పున రైల్వే ఛార్జీలు, గూడ్సుద్వారా సరఫరా అగు సరకులపై 100 కి 12½, రైల్వే పార్సెళ్ళకు నూటికి 25 వంతుల చొప్పున హెచ్చుచేయడం జరిగింది. ఇవే భారనుమనుకుంటుంటే, యిప్పుడుయింకా హెచ్చు చేయడంప్రజల కష్టాలు పోగొట్టుతామని ప్రతిజ్ఞలు చేసిన ప్రజాప్రతినిధులు అనుసరించవలసిన పంథా కాదు.

ఈ హెచ్చింపులు దేనికి దారితీస్తయి ? రైల్వేకార్మికులమీదకు మిగతా ప్రజానీకాన్ని యెదురుతిప్పేందుకు, వీరిద్దరిమధ్య చీలికలు కల్పించేందుకు చక్కగా తోడ్పడతయి, ఈ విధంగా రైల్వేకార్మికుల పూర్తి కోర్కెలను నిరాకరించేందుకు యిది అవకాశాన్ని కల్పిస్తయి. రైల్వే ఆదాయంలో కోట్లకొలది ధనాన్ని దోచుకుపోయేందుకు అనవసరమైన నిధుల నన్నిటిని బ్రిటిషు సామ్రాజ్యవాదులు సృష్టించారు. రైల్వేలను అభివృద్ధిపర్చకుండా రైల్వేకార్మికుల జీతాలను, యితర సౌకర్యాలను పెంపుచేయకుండా వీటికింద కోటానుకోట్లను కూడబెట్టడంజరుగుతున్నది. తాత్కాలిక ప్రభుత్వం సామ్రాజ్యవాదుల కోసం ఖర్చు పెడుతున్న అనవసర వ్యయాలను రద్దుచేసి డిప్రీసియేషను ఫండు వగైరాలలో మూల్గుతున్న ద్రవ్యాన్ని బయటకు లాగితే, రైల్వే చార్జీలు, రేట్ల హెచ్చింపులను ప్రవేశపెట్ట నక్కరలేదు. రైల్వేకార్మికుల కోర్కెలను నిరాకరించేందుకు యీ యెత్తు కాబట్టి, రైల్వేకార్మికులు ముఖ్యంగా యీ హెచ్చింపులకు వ్యతిరేకంగా ఆందోళనచేయాలి. ఆంధ్రాలోని కార్మిక సంఘాలన్నీ, దీనికి వ్యతిరేకంగా నిరసన సభలు, వూరేగింపులుజరిపి వీటిని అపుచేయమని రైల్వే ట్రాన్సుపోర్టు మెంబరుకు, జవహర్‌లాల్‌కు (కేంద్రప్రభుత్వపు వైస్‌ప్రెసిడెంటు) టెలిగ్రాములను తీర్మానాలను పంపాలి."

రైల్వేఛార్జీల హెచ్చింపు కూడదు

స్టేట్ కౌన్సిల్ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

రైల్వే బడ్జెట్‌పై స్టేట్‌కౌన్సిల్లో ఈరోజు సామాన్య చర్చ జరిగింది. రైల్వేఛార్జీలు హెచ్చించినందుకు, మూడవతరగతి ప్రయాణీకులకు సౌకర్యాలు చేయకపోయినందుకు సభ్యులు చాలమంది ప్రభుత్వాన్ని విమర్శించారు.

శ్రీ నారాయణ్ మెహతాగారిలా అన్నారు: "ఛార్జీలు హెచ్చించేందుకు తగిన కారణమేమీ చూపలేదు. రైల్వే ఆర్థిక ఉపసంఘ నివేదిక వచ్చేవరకు ప్రభుత్వం ఆగి ఉండవలసింది. రూ 100 కోట్ల నిల్వఫండుగా తిరిగి అయిదుకోట్లరూపాయలు చేర్చవలసిన అవసరమేమీ కన్పించడంలేదు."

నిరంకుశోద్యోగుల బడ్జెట్

వి. వి. కాలికర్‌గారిలా అన్నారు: "పూర్వం ఇంగ్లీషు ఉద్యోగి చేయలేనిది ఈ ప్రజా ప్రభుత్వం చేసింది. అదేమంటే రైల్వే ఛార్జీలు హెచ్చించడం.

"నిరంకుశోద్యోగుల, బాధ్యతలేని కార్యకర్తల ముద్రపడిన ఈ బడ్జెటును బాధ్యతగల ప్రభుత్వం ప్రతిపాదించడం చాల విచిత్రంగా ఉన్నది. రైల్వే కార్మికులను ప్రభుత్వము ఉదారభావంతో చూడాలి. తగాదా కోరులకు అవకాశ మివ్వరాదు."

బ్రిజలాల్ బియానీగారు, ప్రయాణీకులు పడుతున్న అగచాట్లనువిపులంగావివరించారు. యుద్ధం ముగిసినా ఈ కష్టాలు తీరేట్టులేవన్నారు. ఇప్పుడు మరీ చార్జీలు హెచ్చించడము సరికాదన్నారు.

ఇది ప్రజల బడ్జెటుకాదు

రూప్‌చంద్‌గారిలా విమర్శించారు: "ప్రజాప్రభుత్వం ప్రజలబడ్జెటును ప్రవేశపెట్టలేదు. రైలు ప్రయాణ సౌకర్యాలలో మార్పు రాలేదు. ఇంకేమీ చేయకనే ఛార్జీలు హెచ్చించడం మాత్రం" జరిగింది."

నేటి ప్రయాణీకుల అవస్థలు ఘోరంగా ఉన్నవంటూ, చార్జీలు హెచ్చించడాన్ని పద్మపత్‌సింగ్ సమర్థించాడు.

రైళ్ళకోసం ప్రజలా ? ప్రజలకోసం రైళ్ళా ?

మహేంద్రలాల్‌దాస్ "మాట్లాడుతూ, ప్రజలకోసం రైళ్ళు వుండాలిగాని, రైల్వే కంపెనీ అదాయంకోసం ప్రజలున్నారనుకోడం సరికాదన్నాడు.

కేంద్రప్రభుత్వానికి అధికారంలేని కాంచరపురంలో రైల్వే ఇంజన్ల కర్మాగారం నియమించడంసరికాదని కుంజ్రూ, తిరుమలరావుగారలు విమర్శించారు.

ప్రభుత్వ సమాధానం

ప్రభుత్వ పక్షంగా చీఫ్ కమిషనర్ ఇలా సమాధాన మిచ్చారు:

ప్రయాణీకులు పడుతున్న బాధలువిజమే. అన్నిటిలో పరిస్థితి ఇలాగేఉంది. రిజర్వు ఫండుకు ఎక్కువడబ్బు తీసివుంచామనడం సరికాదు.

జాన్‌మత్తయ్ మాట్లాడుతూ ఛార్జీలు హెచ్చించడాన్ని సమర్థించాడు.

సభ ఫిబ్రవరి 24 కు వాయిదాపడింది.

Microfilmed from photocopy

భారతదేశ సమైక్యతను విచ్ఛిన్నం చేసే పన్నాగం

ప్రజాశక్తి

1947 ఫిబ్రవరి 23 : ఆదివారం

అతి నిరంకుశ శాసనం

మద్రాసు ప్రభుత్వం ప్రస్తుతం అమలులో వున్న 'ప్రజారక్షణ ఆర్డినెన్సు'కు బదులుగా చేయబోయే చట్టంయొక్క ముసాయిదా బిల్లును ప్రకటించింది. "అశాంతిని కలిగించేవారి చర్యలను అరికట్టడానికి ప్రస్తుతమున్న శాసనాలు పరిపోవు గనుక" క్రొత్త శాసనం చేయవలసి వచ్చిందని ప్రభుత్వం చెప్పుకొంది.

సామ్రాజ్యవాదులు ఆర్డినెన్సులు, నిర్బంధశాసనాలు వగైరా చేయవలసి వచ్చినప్పుడల్లా ఇలాంటి సాకునే చెప్తూ వచ్చారు. కాని ప్రజలచే ఎన్నుకోబడిన కాంగ్రెసు మంత్రులు అధికారంలో వుండగా కూడ ప్రభుత్వం అదే సాకులతో ఎలా వచ్చించగలుగుతుందా అనేదే ఆశ్చర్యమైన సంగతి. ప్రజాస్వామ్యవాదులను, దేశభక్తులను, ప్రజాసేవకులను, ప్రజలందరినీ కలవరపరచుతున్న విషాదదృశ్యం ఇదే—

అందుచేతనే చిత్తుబిల్లును ఆర్డినెన్సు కంటే అధ్వాన్నంగా వుందని తీవ్రంగా విమర్శించుతూ 21 తేదీ 'ఆంధ్రప్రభ' సంపాదకీయం ఇలా వ్రాసింది. "వారంటు లేకుండా అరెస్టు, విచారణ లేకుండా ...

ప్రకటన పూర్తిపాఠం

అట్లీ చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇలా వుంది:

"భారతదేశంలో వ్యవహారపాలనం ఏర్పడినప్పటి నుంచి బ్రిటిష్ మంత్రివర్గాలు పనిచేస్తూ వచ్చాయి. ఈ విధానాన్ని అనుసరించి చాలవరకు బాధ్యతను భారతీయులకు అప్పగిస్తూ వచ్చారు. నేడు పౌరపాలన, భారత సైనికదళం చాలవరకు భారతీయులపై ఆధారపడివున్నది. 1919, 1935 లలో పార్లమెంటు ఆమోదించిన భారతచట్టాలు రాజకీయాధికారాన్ని ఎక్కువభాగం భారతీయులకు అప్పగించాయి. 1940 లో కొయలిషను ప్రభుత్వం, భారతీయులే తమదేశానికి నూతన రాజ్యాంగచట్టాన్ని నిర్మించుకోవాలనే సూత్రాన్ని గుర్తించింది. ఇందుకై యుద్ధం ముగిసిన వెంటనే రాజ్యాంగసభను ఏర్పరచవలసిందని 1942 క్రిప్సు ప్రతిపాదనల్లో బ్రిటన్ కోరింది.

బ్రిటిష్ ప్రణాళిక కథ

"ఈవిధానం మంచిదని, ప్రజాతంత్రబద్ధమని బ్రిటిష్ ప్రభుత్వం నమ్మింది. అందుకే మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ పనిని కొనసాగించాలని ప్రయత్నించాం. గత మార్చి 15 వ తేదీ ప్రధాని చేసిన ప్రకటనను పార్లమెంటులోను ఈదేశంలోను, ఎక్కువమంది ఆమోదించారు. భారతీయులే వారి రాజ్యాంగాన్ని వారు ఏర్పరచుకోవాలని ఆ ప్రకటన స్పష్టపరిచింది. భారత ప్రభుత్వ బాధ్యత భారతీయులకు ఇవ్వవలసిన సమయం ఆసన్నమైనదని తెలిపింది.

"అధికారం మార్పు సులువుగా జరిగేందుకు, భావిరాజ్యాంగచట్ట నిర్మాణ మెలా సాగాలో నిర్ణయించేందుకు బ్రిటిష్ రాయబారులు ఇండియాకు వెళ్ళి, మూడు నెలల దాకా భారతనాయకులతో సంప్రతించారు. తామే చొరవ తీసుకోనిది సమాధానం సాధ్యం కాదనుకున్న తర్వాత, తామే కొన్ని ప్రతిపాదనలు చేశారు.

"అన్నివర్గాల ప్రతినిధులతో చేరిన రాజ్యాంగసభ భావి రాజ్యాంగ శాసనాన్ని ...

రాష్ట్రాలతో, సంస్థానాలతో ప్రత్యేక ఒడంబడికలు

అధికారం అప్పగింతకు వ్యవధి 1948 జూన్

కొత్త వైస్రాయి మౌంట్ బాటెన్

భారత సమస్యపై బ్రిటిష్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 20

బ్రిటిష్ ప్రధాని అట్లీ కామన్సుసభలో భారత సమస్యపై ఒక ప్రకటన చేశారు. ఇందులోని ముఖ్యాంశాలు:

(1) 1948 జూనులోగా బాధ్యతగల భారతీయులచేతికి అధికారాన్ని అప్పగించేందుకు తగినచర్యలు తీసుకోవాలని బ్రిటిష్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

(2) ఆ గడువులోగా రాజ్యాంగసభ రాజ్యాంగశాసనాన్ని నిర్మించకపోతే, కేంద్రప్రభుత్వాధికారం ఎవరికి అప్పగించాలి? అధికారం ఏదో ఒక పద్ధతిలో ఉన్న కేంద్రానికి అప్పగించాలా? లేక కొన్ని ప్రాంతాలలో ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలా? లేక మరొకవిధంగా అప్పగించాలా అనే విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఆలోచిస్తుంది.

(3) సంస్థానాల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వానికున్న సార్వభౌమాధికారాలను ఏవిధమైన బ్రిటిష్ ఇండియా ప్రభుత్వానికిగాని అప్పగించే ఉద్దేశం బ్రిటన్‌కు లేదు.

(4) ఇప్పుడున్న వైస్రాయి లార్డువేవెల్ ఉద్యోగం రద్దవుతుంది. ఈయనస్థానే వైస్రాయిగా లార్డుమౌంటుబాటన్ నియమించబడినారు. మార్చి నెలలో అతడు ఉద్యోగస్వీకారం చేస్తాడు. లార్డువేవెల్‌ను పదవినుంచి తొలగించడానికి కారణమేమని చర్చిల్ ప్రశ్నించాడు. పరిస్థితులు మారుతున్న ఈ సమయంలో మార్పు అవసరమని భావించామని అట్లీ అన్నాడు. కారణం చెప్ప నిరాకరించాడు.

★

సార్వభౌమాధికారాలను ఏవిధమైన బ్రిటిష్ ఇండియా ప్రభుత్వానికి గాని అప్పగించే ఉద్దేశంమాకు లేదు. 1948 జూన్‌లోగా సార్వభౌమాధికారాలను మొత్తంగా రద్దుచేసే ఉద్దేశమూ లేదు. కాని ఈ సంధి సమయంలో ఆయా ప్రత్యేక సంస్థానాలతో బ్రిటిష్ ప్రభుత్వానికి ఉన్న సంబంధాలు ఒడంబడికల ద్వారా మార్పులు జరిగే అవకాశమున్నది.

"అధికారాన్ని ఎవరికి అప్పగించాలని నిర్ణయిస్తామో ఆ ప్రతినిధులతో అధికార వినిమయం విషయంలో ఏర్పడే సమస్యలను చర్చించి ఒడంబడికలు చేసుకునేందుకు బ్రిటన్ రాయబారాలు సాగిస్తుంది.

"భారతదేశంలో నున్న బ్రిటిష్ వర్తకులు, పారిశ్రామికులు యీ కొత్త పరిస్థితులలో తమ వర్తకానికి, పరిశ్రమలకు నూతన రంగం ఏర్పడుతుంది. అందుకు వారు ఎదురుచూస్తారని ...

రాజ్యాంగసభ పనిచేయలేకపోయింది

కేంద్రానికో లేక రాష్ట్ర ప్రభుత్వాలకో అధికారం అప్పగింత

అధికారం మార్పుకు అవధి

కాంగ్రెసు లీగుల ఆంటిపోరు

సంస్థానాల అధికారం కేంద్రప్రభుత్వానికి అప్పగించరు

వేవెల్ ఉద్యోగానికి స్వస్తి

వేవెల్ తొలగింపుపై ప్రశ్నల వరపరం

(మిగతా 11 వ పేజీలో)

ఎస్టేట్ ల్యాండ్ రెవిన్యూ బిల్లు జమీందారీలకు ఆయువుపోస్తుంది

ఒకప్రక్క రైతును జోకొట్టడం, మరోప్రక్క జమీందారుకు 'భయంనాస్తి' అని హామీ

ఇదీ నేటి మంత్రివర్గ పంథా

వై. వి. కృష్ణారావు

జమిందారీ విధానం సామ్రాజ్యవాదుల సృష్టి : సామ్రాజ్యవాదుల ఉనికికి పట్టుగొమ్మ. బ్రిటిష్ ప్రభుత్వానికి భారతదేశంలో 'క్విస్లింగు'లు (కీలుబొమ్మలు) జమిందార్లు. నూటఏబది సంవత్సరాల నుండి, సామ్రాజ్యవాదులతోపాటు మన రైతాంగాన్ని పీల్చి పిప్పిచేశారు. కోట్లకొలది యకరాలను బంజర్లుగా, పాడు పెట్టారు. జలాశయపు మరమ్మతులు నిర్లక్ష్యంచేసి కృత్రిమంగా నీటి కొరతను కల్పించారు. క్రమంగా వ్యవసాయం క్షీణదశకొచ్చింది. పంటలు తగ్గిపోయినాయి. ఎడతెగని కరువు కాటకాలు, కిబొస్సుల రేషన్లు వచ్చి పడ్డాయి. ...

రికార్డులను సెటిల్‌మెంటు ఆఫీసర్లను కట్టుకుని సృష్టించడమో చేస్తారు. అంతా గుల్ల చేసిన తరువాత ఎక్కువ ఆదాయం చూపి యెక్కువ నష్టపరిహారం పొందప్రయత్నిస్తారు. అప్పుడు రెవిన్యూమంత్రి కరంతుగారు 'తగిన నష్టపరిహారంతో కూడిన జమీందారీల రద్దు బిల్లును తయారుచేస్తారు. దానితోపాటు జమీందార్లు తమ ఎస్టేట్లను ప్రభుత్వానికి అమ్మేందుకు 'తగిన నష్టపరిహారం' 'బిల్లు' (యెస్టిమేటు) గూడ సిద్ధంచేస్తారు. ముందు 'ల్యాండు రెవిన్యూబిల్లు'ను చట్టాన్ని చేయడం, తరువాత నష్టపరిహారమిచ్చి జమీందారీలను రద్దుచేస్తాం ...

కాళీపట్నము చల్లపల్లి వగైరా జమీన్ రైతుల కష్టములు

జమీందారీవిధానం రద్దు మంత్రివర్గం బూటకపు వాగ్దానం

ఎస్టేట్సు లాండు రెవిన్యూ బిల్లు—జమీందారీ విధానానికి దీర్ఘాయువు

జమీందార్లకు నష్టపరిహారం కోరే హక్కులేదు

జమీందార్లకు అంతులేని నష్టపరిహారం — రైతులకు ఉప్పుర్రాళ్ళు

(మిగతా 11 వ పేజీలో)

విచారణలేకుండా పోలీసు రిపోర్టుల పప్పుడమేనా?

మెనన్నీ కమిటీ సలహాలను అమలుపరచండి!

కాలికట్ 31-12-46

ప్రకాశంగారూ!

ఈనెం 29 వ తేదీన మద్రాసులో మిమ్మల్ని కలుసుకున్నప్పుడు, మలబార్ స్పెషల్ పోలీసును వెంటనే పిలిపించటానికై తగుచర్యలు తీసుకోవాలనీ, ఉత్తర మలబారులో సాగించబడుతున్న నిర్బంధ విధానాన్ని వెంటనే విరమింపచేయవలసిందనీ నేను కోరాను.

కమ్యూనిస్టులు దౌర్జన్యాలు చేశారని అధికారులు వ్యాపింపచేసిన వార్తలు ఎంతవరకు నిజమో తెలుసుకోనేటందుకై ఆయా ప్రదేశాలకు వెళ్ళి స్వయంగా మీరంతటమీరే చూడవలసిందని కూడా కోరాను.

ఆసమయంలో మీరునన్ను చేయవలసిన పనిఏమిటో ఏమన్నా స్పష్టమైన సూచనలు చేయగలవా అని అడిగారు. నా సహచరులు కొందరితో ఆవిషయమై సంప్రదించి ఈ దిగువ సూచనలు మీ ముందు పెడుతున్నాను.

సిద్ధంగా ఉన్నారని కిసాన్‌సభ- కమ్యూనిస్టుపార్టీల తరఫున నేను బాధ్యత వహిస్తున్నాను రైతులు, మక్తాలను ధాన్య రూపంలోనే ఇవ్వాలని ఒత్తిడిచేయరాదని మాత్రమే మా కోరిక.

ఈవిధంగా చేస్తే దొంగమార్కెట్లకు ఆధారం అంతరిస్తుంది ఏమంటే మలబారులో రైతులు జమీందారుకు మక్తా రూపంలో ఇమ్చుకుంటూన్న ధాన్యం అంతా దొంగమార్కెట్లకు చేరిపోతూంది. (ఎంత ఉత్పత్తి అయిందో జమీందార్లకు ఎంత మక్తా చెల్లించబడిందో, ప్రభుత్వం ఎంత ధాన్యాన్ని సేకరించగలిగిందో లెక్కలు ఇచ్చి ఈ విషయాన్ని విరూపించగలను.)

ఏమిటంత ప్రమాదం వచ్చింది?

జమీందార్లు తమగాదులను ధాన్యంతో నింపుకొనే బదులు డబ్బుతో జేబులు నింపుకోవచ్చు. అందువల్ల దేశానికి ఏమైనా ప్రమాదం సంభవిస్తే అప్పుడు మలబారు పోలీసులను పంపవచ్చు. ఒక ప్రశ్న అడుగుతాను ...

ఎమ్‌ద్రాసు ప్రధాని ప్రకాశంగారు అసెంబ్లీలోను కౌన్సిల్‌లోను ఆర్డినెన్సును సమర్థించుతూ మాట్లాడారు. ఇన్నాళ్ళు కాంగ్రెసు నాయకులపై విరంకుశోద్యోగులు చేస్తూ వచ్చిన వాదనలనే వారు వల్లించారు.

"బాధ్యతగల మంత్రులు కమ్యూనిస్టులలో సంప్రతింపులకు పోతే అవమానింప బడ్డారు" అంటూ ప్రకాశంగారు వాదించారు. ఇ. యం. యం. యస్. నంబూద్రిపాద్ వ్రాసిన ఈ రెండు జాబులు పైవిందలో ఎంత సత్యమున్నదీ తెలియజేస్తాయి. నంబూద్రిపాద్ భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యులు, నాల్గువేల కేరళ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల నాయకులు. అనేక సంవత్సరాలు కేరళ రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగాను, ఎ. ఐ. సి. సి. సభ్యులుగాను పనిచేశారు. తమతోపాటు సామ్రాజ్యవాదులను ఎదిరించి పోరాడిన సోదర స్వాతంత్ర యోధుల కంటె, ఐ. సి. యస్. ఆఫీసర్లను ప్రకాశంగారు నమ్మారు. ఈ ఉత్తరాలను చదివి మీరే విర్ణయించండి ఎవరు అవమానకరంగా ప్రవర్తించారో. [సం.

మలబారులో పోలీసుల దురంతాలు

(మా విలేఖరి)

కాలికట్, ఫిబ్రవరి 19

ఆర్డినెన్సు పరిపాలనలో అరెస్టులు అతి సాధారణవిషయం అయిపోయాయి తమ దుశ్చర్యలను కప్పిపుచ్చడానికై కాంగ్రెసు ప్రభుత్వం పడుతూన్న శ్రమ చూసి పోలీసు ఆఫీసర్ల దురంతాలకు పట్టపగ్గాలే లేకుండావున్నాయి.

ఈ నెల 19 వ తేదీన ...

... విప్పేస్తామని బెదరించారు.

ఇక్కడ ఒక్క విషయం గమనించాలి ఆ ఇంట్లోనున్న కొద్ది పుస్తకాలు, బట్టలు తప్ప కుష్టింబుకు ఆస్తిపై ... హక్కులేదు. అదంతా ఆయన తల్లిది. సోదా జరిగినప్పుడు ఆమె ఇంట్లోలేదు. ఆమె చిన్నకొడుకు 14 ఏళ్ళవాడుమాత్రం వున్నాడు. పోలీసులు కుండలు సహా పగలకొట్టారు ...

దురంతాలెప్పటికి?

అనధికార విచారణకమిటీని నియమించండి!

కాలికట్ 14-1-47

ప్రకాశంగారూ!

బ్రిటన్-అమెరికా సామ్రాజ్యవాదుల పోటీతో

పాలస్తీనా నరకకూపమయింది

ఐక్య ప్రజారాజ్యస్థాపనకు అభివృద్ధికాముకుల ఆందోళన

పడమటి ఆశియాలో బ్రిటిష్ ప్లానులన్నీ తలక్రిందులవుతున్నాయి. క్రిందటినెల ఈజిప్టుసంప్రతింపులు భగ్నమైనాయి. ఇప్పుడు పాలస్తీనా రాయబారాలు చెడిపోయాయి పాలస్తీనా విషయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ... దిన ప్లానుకు అంగీకరించడానికి వారిజోహుకుందారులైన అరబ్బుదేశాలపాలకులకే ధైర్యం లేకపోయింది.

చివరకు ఈసమస్యను మిత్రరాజ్యసమితికి వప్పగించడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించింది. కాని దీనిని ... భద్రతాసంఘం ఎదుటపెట్టరట సెప్టెంబరులో జరిగే మిత్రరాజ్యసమితి మహాసభ ఎదుటనే పెడతారట ... గా పరిస్థితులను మరీ అధ్వాన్నం చేయడానికి కావలసినదంతా చేస్తారని వేరే చెప్పనక్కరలేదు

... పు ఈసంప్రతింపుల తతంగం ... వగా, మరోవైపు పాలస్తీనా ... కూపంలా తయారయింది. ... దౌర్జన్యవాదుల నరికట్టడం అనే ... బ్రిటిషు అధికారులు దేశమం ... సైనికపాలనను అమలుజరుపు ... రు.

... కి పాలస్తీనా అంతా ఒక రంగంలాగా మారిపోయింది. ... ఒక్క బ్రిటిష్ సైనికులేకాదు ...

ప్రాచ్యరంగంలో అమెరికా అడుగు పెట్టింది. ఒకసారి అరబ్బుల పక్షం, మరొకసారి యూదుల పక్షం అవలంబిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ కిష్టం వచ్చినట్లు ఆడుతూన్న ఆటలకు అంతరాయం కలిగింది.

మొదటి ప్రపంచయుద్ధం పూర్తిఅయినప్పుడు పాలస్తీనాఅరబ్బుల స్వాతంత్ర్య వాంఛను అరికట్టడానికి అప్పటి బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డు బాల్ఫోర్ ...

అభివృద్ధికి పాలస్తీనా ప్రతిష్టంభన అడ్డు తగులుతూందని అమెరికా ప్రభుత్వ వర్గాలే ఆందోళన చేయ నారంభించారు.

పడమటి ఆసియాలో తమకు ముఖ్యమయిన కీలుబొమ్మగా ఒకరిని ఉంచుకోవాలని అమెరికా సామ్రాజ్యవాదులు విశ్చయించుకున్నారు. ఆ ఉద్దేశంతో యూదులను. వారి 'ప్రత్యేకరాజ్య' వినాదాన్ని అన్ని విధాల బలపరచడం మొదలు పెట్టారు వెంటనే లక్షమంది యూదు ...

యూదు అభివృద్ధివిరోధకుల్లో కరడుగట్టిన వర్గాలు. వారు సామ్రాజ్యవాదానికిగాని. బ్రిటిషువారికిగాని వ్యతిరేకులుకారు. ఈ విషయం వారే తమ కరపత్రాలలో ఒప్పుకున్నారు. 'పాలస్తీనా న్యూస్' అనే పత్రిక పేర్కొన్న ఒక కరపత్రములో ఈదౌర్జన్యవాదులు యిలారాశారు:

"ప్రపంచంలోగాని. పడమటి ఆసియా. పాలస్తీనాల్లోగాని బ్రిటిష్‌వారి స్థానాన్ని బలహీనంచేయడం మాఉద్దేశం కాదు. మాతో రాజీ కుదుర్చుకోవడం బ్రిటనుకే శ్రేయస్కరం అని నచ్చచెప్పడమే మా ఉద్దేశం."

అరబ్బునాయకుల ధోరణి

లండను సమావేశంలో బ్రిటన్ సూచించిన ప్లానుకు అరబ్బు నాయకులు అంగీకరించేవారే. కాని, అలాచేస్తే అరబ్బు దేశాల ప్రజలందరూ ఉప్పెనగా లేస్తారనీ, తమఉనికికే ముప్పువస్తుందనీ వారికి తెలుసు. ఆ భయంతోనే వారా ప్లానును విరాకరించారు.

ఒకవైపు విభజన పనికిరాదంటూ మరొకవైపు బ్రిటిష్‌సామ్రాజ్యవాదులతో రాజీకి ప్రాకులాడుతూ గ్రాండుమప్తీ ఇటీవల చేసిన ఒక ప్రకటన, అరబ్బు నాయకుల ధోరణి విస్పష్టం చేస్తోంది.

"నేను బ్రిటనుకు శత్రువును కాను. పాలస్తీనాలో యూదు రాజ్యస్థాపనకు అవకాశాలు కలిగిస్తే, ఎడతెగని సంక్షోభం కలుగుతుందనిమాత్రమే నా వాదన పాలస్తీనా ఎల్లప్పుడూ బ్రిటన్‌తో స్నేహంగా ఉండాలనే నా వాంఛ" అని అతనన్నాడు

మప్తీ, అతని అనుచరులైన అభివృద్ధివిరోధక అరబ్బునాయకులూ వ్యతిరేకిస్తున్నది బ్రిటిష్‌సామ్రాజ్య ప్రభుత్వపు పెత్తనాన్నికాదు పాలస్తీనాలో యూదులు ఉండకూడదనీ, వారి న్యాయమైన కోర్కెలనుకూడా అంగీకరించకూడదనే వారి ఆందోళన.

ఈవిధంగా యూదు, అరబ్బు అభివృద్ధివిరోధక నాయకవర్గాల రాజీ రాజకీయాలతో పాలస్తీనాలో భయంకరమైన అంతర్యుద్ధ పరిస్థితు లేర్పడుతున్నాయి.

ఆశాసూచకమైన ప్రజాఉద్యమం

ఈ రాజీ రాజకీయాలను, బ్రిటిషు సామ్రాజ్యవాద పెత్తనాన్నీ ప్రతిఘటిస్తూ పాలస్తీనాలో యూదు, అరబ్బు ఐక్యప్రజాఉద్యమం అప్పుడే తలచూపింది. పాలస్తీనాలో అనేక ప్రాంతాల్లో ఇటీవల యూదు, అరబ్బు ఐక్యప్రదర్శనలు జరిగాయి. "పాలస్తీనా సమస్యను మిత్రరాజ్యసమితికి వప్పగించండి".

"పరాయిసామ్రాజ్యవాదులతో రాజీ బేరాలు మానండి.

"యూదు అరబ్బు పరస్పర ఒడంబడిక కుదుర్చుకోండి.

"బ్రిటిష్ సేనలు తొలగిపోవాలి.

"యూదు - అరబ్బు ప్రజాతంత్ర, స్వతంత్రరాజ్యం ఏర్పడాలి - అనే వినాదాలు మారుమ్రోగాయి.

పాలస్తీనా సమస్య మిత్రరాజ్యసమితికి వప్పగించాలనే వినాదాన్ని పాలస్తీనాలోని యూదు, అరబ్బు అభివృద్ధి కాముకులూ, ఈజిప్టు ప్రజాపక్షమయిన వాఫ్‌పార్టీ, అరబ్బు దేశాల్లోని కమ్యూనిస్టుపార్టీలు బలపరుస్తున్నాయి. పాలస్తీనా ప్రజలకు స్వాతంత్ర్య అభివృద్ధి చేకూరాలంటే ఈనాడు అదొక్కటే మార్గమని వారందరూ నమ్ముతున్నారు.

ఆలీ అస్రాఫ్

నాటక ప్రదర్శన సమీక్ష

"పరివర్తన"

సెట్టి ఈశ్వరరావు

భారతదేశంలో సోషలిస్టు వ్యవస్థను స్థాపించడమే

కార్మికోద్యమ లక్ష్యం

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్

సమావేశంలో ప్రసంగాలు - తీర్మానాలు

అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెసు సమావేశం కలకత్తాలో విల్లింగ్టన్ చౌకులో 16 వ తేదీన ఆరంభమైంది. పదివేల మంది కార్మికనాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం వివిధ భాగాల నుండి ప్రముఖ కార్మికనాయకులు ఎస్. ఎ. డాంగే, యన్. యమ్. జోషీ, మిరాజ్‌కర్, బ్రిటిషు నౌకా కార్మికసంఘ నాయకుడు లీడ్ మొదలైనవారు సభకువచ్చారు. ప్రపంచ యువజన ప్రతినిధివర్గసభ్యులుకూడ సమావేశంలో పాల్గొన్నారు.

అధ్యక్షోపన్యాసం

సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీమృణాలకాంతిబోసుగారిలా ఉపన్యసించారు:

"మహత్తరమైన రాజకీయ సాంఘికవిప్లవమొక్కటే నేడు భారతదేశాన్ని కలవరపెడుతున్న సాంఘిక విపరీతఅసమానతలను పెకలించి వేయగలదు. ఆవిప్లవం అహింసాయుతం కావచ్చు. లేదా హింసాపూరితం కావచ్చును కార్మికోద్యమానికి అగ్రగామియైన అఖిల భారత ట్రేడుయూనియన్ కాంగ్రెసు ఈ విప్లవాన్ని కొనసాగించడంలో ఎక్కువ భాగాన్ని నిర్వర్తించవలసి ఉన్నది.

సమ్మెహక్కు తొలగించేందుకు ప్రభుత్వయత్నం

"కార్మికుల సమ్మెహక్కును నిర్మూలించేందుకు కేంద్రంలోను, రాష్ట్రంలోను ప్రభుత్వాలు కాపలాలు చేస్తున్నవి. అంతే కాక తీవ్ర నిర్బంధవిధానాన్ని అమలుజరుపుతున్నవి. ఈ ప్రయత్నాలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. హిందూస్థాన్‌లో గాని, పాకిస్థాన్‌లో గాని మనకు సోషలిజాన్ని సంస్థాపించడమే పరమాదర్శం కాబట్టి మన ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఒకనిర్ణీత ప్రణాళికతో ఆ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు సిద్ధపడాలి.

విప్లవకార్యక్రమంలో కార్మికుల ఐక్యత

"విప్లవకార్యక్రమ ప్రాతిపదికపై కార్మికులలో సమైక్యతను సృష్టించుకోవడం అత్యవసరం. కార్మికుల ముందున్నసమస్య మతసమస్యకాదు. కేవలం కడుపునిండా అహారం, అర్థమైన జీవితప్రమాణం. ఇదే కార్మికసమస్య. ఈ సందేశాన్ని మనసంఘం దేశంలోని మూలమూలలకు వ్యాపింపజెయ్యాలి

పరస్పర విద్వేషం పెంచేవారు ప్రజాశత్రువులు

"సోదరులపై — వారు ముస్లిములుగాని హిందువులుగాని - తమలో ద్వేషం రెచ్చగొట్టేవారు తమ శత్రువులని ప్రజలకు ఎప్పటికీ తెలిసి లేకుండా బోధించాలి. సోదరుల కలహం తమ ఆర్థికదుస్థితిని బాగుపరచేందుకున్న అవకాశాలన్నీ నిర్మూలించుకోవడమే నని, ముఖ్యంగా అది పేదవారికి పరమ శత్రువనీ తెలియజెప్పాలి. ఇందుమూలంగా ధనికవర్గంక్రింద తమ బానిసత్వం మరింత బలపరుచుకోవడమే అవుతుంది. మతంపేర కార్మికులు మోసపోరాదు.

జాతీయప్రభుత్వం వస్తూనే మనపని ముగియలేదు

"జాతీయప్రభుత్వం కేంద్రంలో వచ్చిందికనక, కార్మికులు తమ అభిప్రాయాలను వారికి తెలపడంతప్ప వేరే పని లేదని భావించరాదు. హా కలాంటి భ్రమలు లేవు. మనముందున్న కర్తవ్యం చాల సులభమని ఇదివరలి సంఘటనలు తెలియజేయడంలేదు.

"అయినప్పటికీ, ప్రజాసేవపరాయణుడైన పండిత నెహ్రూను నేను అభినందిస్తున్నాను. నెహ్రూప్రభుత్వమింకాబలపడలేదు. ఇంగ్లీషు సామ్రాజ్యవాదులు, నిరంకుశోద్యోగులుండి కొత్త ప్రభుత్వానికి మూడే సంధి యుగంలో అభివృద్ధికర శక్తుల తోడ్పాటు ప్రభుత్వానికి అవసరం. కాబట్టి మన విమర్శలు నిర్మాణాత్మకంగా వుండాలి.

కార్యక్రమంలో ప్రభుత్వ కాలహరణం

"ప్రభుత్వ విధానాన్ని తెలిపే పంచవర్ష ప్రణాళిక విషయమై నా అభిప్రాయం తెల్పుతున్నాను. ఈ ప్రణాళికను అమలు జరపడంలో చాల కాలహరణం చేస్తున్నారు. ముఖ్యంగా కార్మికుల గృహసమస్య విషయంలో చూడండి. ఒక్క ఇటుక ఉంచలేదు. ఒక్క వెదురుబద్ద కట్టలేదు. 1948 మార్చికంతా గనుల కార్మికుల గృహనిర్మాణం పూర్తి అవుతుందనేమో ప్రభుత్వం వాగ్దానం చేసింది.

"ఈ విధానం వెనుక నిజంగా దానినమలు జరపాలన్న చిత్తశుద్ధి ఉంటే సోవియటులో లాగే ఇబ్బందులన్నింటినీ దాటవచ్చును.

ప్రభుత్వ దమననీతి

"కార్మికుల యెడల ప్రభుత్వం అనుసరించవలసిన విధానంగూర్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమావేశమై పునర్విమర్శించుకోవాలి.

"నేడు భారతదేశంలోని ఆర్థిక వ్యవస్థ, అతివేగంగా మారుతున్న సాంఘిక వ్యవస్థ అవసరాలకు అనువుపడదు. దేశమంతటా వెల్లివిరుస్తున్న ఉద్యమాలను అణచివేసేందుకు నిర్బంధవిధానం ఒక్కటే మార్గమని ప్రభుత్వం దానినే అవలంబిస్తున్నది. దేశంలోని వివిధ ప్రాంతాలలో పోలీసుల కాల్పుల మూలంగా రక్తం ప్రవహించింది. వందల కొలదిమంది అరెస్టయ్యారు.

సమ్మెహక్కు తొలగించరాదు

"తగినంత కారణం లేకుండా సమ్మెలు చేయరాదుగాని సమ్మెహక్కునే వదులుకొనే సమయం రాలేదు. కార్మికులచేతనున్న మహత్తరమైన ఆయుధమిది. దేశంలోని పనులన్నీ ఒక్కవారం కట్టిపెడితే బ్రిటిషువారు వెళ్ళిపోక తప్పదని పటేల్ చెప్పారు. ఇప్పటికైనా దేశంలోని అసమానతలను రూపుమాపేందుకు అలాటి సర్వవ్యాపిత సమ్మె అవసరం కాదా?

వ్యవసాయ కార్మికులతో సంబంధం ఏర్పరుచుకోవాలి

"సంఘటిత కార్మికులు మతకలహాలలో చేరలేదు. మతావేశానికివారు పాలుపడలేదు.

"ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వ్యవసాయ కార్మికులతో సంబంధం ఏర్పరచుకొని వారి క్షేమానికై పాటుబడాలి. దేశంలో వ్యవసాయరంగంలోని కార్మికులను మతావేశంలో ముంచజూస్తున్నవారి చర్యలను అరికట్టి ఆ కార్మికులలో సామరస్యం ఏర్పరచాలి

"రాజకీయ పార్టీల భావాలకు ప్రత్యేకం ప్రాముఖ్యమివ్వక కార్మికప్రతినిధులు ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆశయాలకై పాటుబడాలి."

కార్మికులలో సమైక్యత రావాలి

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ మాలిక్ స్వాగతమిస్తూ ఇలా చెప్పారు:

"మనమీరోజు జాతీయ అంతర్జాతీయ పెట్టుబడిదారీవర్గ శక్తులు కలిసి తీసేదెబ్బను ఎదుర్కోవాలి. అందుకై మనం సమైక్యత నేర్పరచుకోవాలి. భారతదేశాన్ని సంపూర్ణంగా ప్రజాపరం చేయాలన్న ట్రేడ్‌యూనియన్ ఆదర్శానికై విప్లవపరిపక్వతను నెరవేర్చాలి."

ప్రపంచ ప్రజల సమైక్యతకు విజయం

ప్రపంచ యువప్రతినిధి సందేశం

ప్రపంచ యువజన ప్రతినిధివర్గం సమావేశ స్థలానికి హస్తధ్వానాలతో కార్మిక ప్రతినిధులు ఆహ్వానించారు. అందులోని సోవియట్ ప్రతినిధి ఓల్గా ఇలా ఉపన్యసించింది:

"తాము స్వతంత్రులు కావాలి, శాంతంగా జీవితం గడపాలి అనే రెండు ఆదర్శాల కోసమే నేడు ప్రపంచ ప్రజలు పనిచేస్తున్నారు. గత యుద్ధంలో ఆప్రజలు ఫాసిజం సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా పోరాడి జయించారు. వారి విజయం ప్రపంచ కార్మిక యువ సమైక్యతపై ఆధారపడింది.

"నేడు ప్రపంచంలో కార్మికులలోను, యువకులలోను సోదర ప్రేమ, సమైక్యత అవసరం. అలా అయితేనే మనం మన ఆశయాన్ని సాధించగలం.

"ప్రపంచ ప్రజా సమైక్యత విజయమందాలి."

17 వ తేదీ సమావేశంలో ప్రభుత్వం తెచ్చిన కార్మిక తగాదా బిల్లును ఖండిస్తూ ఒక తీర్మానాన్ని కామ్రేడ్ డాంగే ప్రతిపాదించారు. బలవంతపు మధ్యవర్తిత్వాన్ని పెట్టడంవల్లను, కార్మికుల సమ్మెహక్కున తొలగిస్తున్నందుకు ఈ బిల్లును తీర్మానం తీవ్రంగా ఖండిస్తున్నది.



కామ్రేడ్ ఎస్. ఎ. డాంగే

కార్మిక తగాదా బిల్లును కార్మికులు ఆమోదించరు

కార్మికుల సమైక్యత దృఢపడింది

ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తీర్మానాలు

"తాత్కాలిక ప్రభుత్వం 1929 కార్మిక తగాదా చట్టంలోని ఆక్షేపణకరమైన షరతులను తొలగిస్తారని కార్మికులు ఆశించారు. సమ్మెలను చట్టవిరుద్ధమని చెప్పే పాత సామ్రాజ్యవాదుల చట్టంలోని షరతులను రద్దుపరుస్తారని విశ్వసించారు. కాని తాత్కాలిక ప్రభుత్వంవారి ఆశలకుపరమవిరుద్ధమైన పద్ధతిలో నడవడం మొదలు పెట్టింది. 1929 కార్మిక తగాదాచట్టంలోని పాడు షరతులను తొలగించకపోవడమేగాక, వానిని మరింత శాశ్వతంగా ఉంచగల బిల్లును తాత్కాలిక ప్రభుత్వం కొనివచ్చింది. నిరంకుశంగా యుద్ధసమయంలో భారత కార్మికులపై ఇండియా రక్షణచట్టంలోని ఆక్షేపణకరమైన సూత్రాలన్నీ ఇప్పటిబిల్లులో ఉన్నవి

"సమ్మెలు తొలగించాలంటే వాని మూలకారణాలను తుదముట్టించాలి. కాని నిర్బంధ విధానంతో లాభంలేదు.

"నేడు వెంటనే కార్మికుల జీవనవేతనాలను నిర్ణయిస్తూ, వారికి జీవితానుకూలమైన పరిస్థితులను కల్పిస్తూ ప్రభుత్వం చట్టం చెయ్యాలని కోరుతున్నాము.

"ఈ కార్మిక తగాదాబిల్లును, అనవసరమైనమార్పులు చేయకుండా చట్టంచేసినట్లయితే కార్మికసంఘాలు దీనిని ఆమోదించవు."

ప్రభుత్వం కార్మికసమస్యను పరిష్కరిస్తుందా?

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డాంగే ఇలా ఉపన్యసించారు:

"ఇలాంటి చట్టాలు చేయడం ప్రజాక్షేమానికి అవసరమని ప్రభుత్వం చెబుతున్నది. కార్మికులు తిండికి మాడుతున్నారు. న్యాయమైన కూలి, తిండి, బట్ట, ఇల్లు కావాలని కోరితే ప్రభుత్వం చెబుతున్న దేమిటి? కొత్త విధానం అన్నీ చేస్తామంటున్నారు.

"కాని కార్మిక సమస్యను ప్రభుత్వమెలా పరిష్కరిస్తున్నది? తామేవో పంచవర్ష ప్రణాళికలు, దశవర్ష ప్రణాళికలు వేస్తున్నామని, 1950 నాటికి కార్మికులకు కావలసిన తిండి బట్ట వస్తుందని ప్రభుత్వం అంటున్నది.

"ఒకవేపు ఉపసంఘాలను నియమిస్తున్నారు. ఆ సంఘాలు చేసిన సూచనలను సమాలోచనలు చేయడానికి కమిషన్లు నియమిస్తారు. ఆతర్వాత వానిని చట్టాలుచేస్తారు. ఈలోగా కార్మికులు వేచి చచ్చినట్లు పడి ఉండకపోతే పోలీసు తుపాకి గుండ్లకు ఎర కావలసి వస్తున్నది.

ప్రజలుసమ్మెలనుబలపరుస్తున్నారు

"ప్రజలంపేరుచెప్పిన సమ్మెలను ఈనాడు ప్రభుత్వం నిషేధిస్తున్నది. పోస్టల్ సమ్మె బలిగురుండగా దానిని బలపరుస్తూ 40 లక్షల మంది కలకత్తా ప్రజలు సామూహిక హర్తాల్ చేశారు.

"ప్రజలే ఇలా ముందుకువచ్చి సమ్మెలను బలపరుస్తుంటే, సమ్మెలు ప్రజలకు నష్టకరమని ప్రభుత్వం చెప్పడంలో అర్థమేముంది? ఏ ప్రజలను ప్రభుత్వంరక్షించదలచుకున్నది? ప్రభుత్వం రక్షించదలచుకున్న ది సామాన్య ప్రజలనుకాదు, కేవలం అత్యల్ప సంఖ్యాకులుగానున్న జమీందారులను, పరిశ్రమ యజమానులను మాత్రమే. ప్రభుత్వం రక్షిస్తామనే ప్రజల్లో 38 కోట్లసామాన్య ప్రజలకు తావులేదు,

నాయకులు తప్పుదారి పడకుండా చూడాలి

"కాంగ్రెసు నాయకులు, కార్మికులు తప్పు దారి పడకుండా ఉండాలని హెచ్చరిస్తు: కాని నిజానికి మనమాబిల్లును ఖండిస్తున్నామంటే, ప్రజాక్షేమానికివిరుద్ధ ఆ నాయకులు తప్పుదారిని పడకు ఉద్దేశంతోనే

"ప్రజాకోటిలో అత్యధిక సంఖ్యా కార్మికులు, రైతులు అన్న సంగతిని కులు మరచిపోరాదు. కార్మికులు [illegible] పోవడం లేదు. కాని, పరిశ్రమలం [illegible] నుల మోసానికి నాయకులే లోనవుతు:

చట్టాలతో కార్మిక కర్షకులను ఆపలే[illegible]

"రైతు కార్మిక పోరాటాలను చట్ట అణచివేయాలని వారు ఆలోచిస్తు: భూత, భవిష్యద్వర్తమానాలను నాయకులకుగల విజ్ఞానంపై గౌరవ భా సవినయంగా నేను విన్నవిస్తున్నదే: నేడు చైతన్యవంతమైన నూతన కార్మిక వర్గాన్ని మాత్రం నాయకులింకా అర్థం కోలేదు.

"పూర్వంలాగా బానిసగా పనిచే దానికి నేటి కార్మిక కర్షకులు సిద్ధంగా పనిచేసి ఉత్పత్తి చేసేందుకు సిద్ధంగా మని, కడుపునిండా తిండి, బట్ట దొరి గ్రంగా జీవించాలని నూతన భారతదే మాతన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ని లని వారు నిశ్చయించుకున్నారు.

కాంగ్రెసు పొరబడితే కాం[illegible] వాదులు తెలియచెప్పాల[illegible]

డాంగే ఉపన్యాసం కరతాళధ్వ[illegible] ముగిసింది. కాంగ్రెసువాది ఖేడ్గీకర్ తీర్మానాన్ని బలపరుస్తూ ఇలా ఉపన్యసించారు:

"డాంగే తీర్మానాన్ని కాంగ్రెసువాదివైయుండి ఏందుకు బలపరుస్తున్నావు అని [illegible] సన్నుడిగారు. నేను ఘనమైన కాం[illegible]వాదిగా ఈ తీర్మానాన్ని బలపరుస్తు: విస్పష్టంగా తెలియచేస్తున్నాను కాంగ్రెస్ లు తప్పుచేస్తే, ఆతప్పును తెలియ[illegible] నిజమైన కాంగ్రెసువాది ధర్మం." ఈ విధంగా ఖేడ్గీకర్ అన్నప్పుడు సభాభవనమంతా హర్షధ్వానాలు చెలరేగాయి. తిరిగి ఇలా ఉపన్యసించారు:

"కార్మికులకు హరతాళ్‌లేమీ [illegible] మైనవికావు. పీడనమూలంగా [illegible] లకు కృపాలు కావలసి వస్తున్నది [illegible]

(మిగతా ప్రక్కపేజీలో)

కడుపు నిండని జీతాలే సమ్మెలకు దారితీస్తున్నవి

1946 లో పోలీసు తుపాకులకు ఎరయైన కార్మికవీరులు

కార్మికులపై జరిగిన పోలీసు కాల్పులకుచెందిన యధార్థాంశాలు ఈ క్రింద ఇస్తున్నాము. విచారణ జరిపి ఇవి కాదనడానికి ప్రభుత్వం సాహసించడంలేదు. ఇందులో తిరువాంకూరు కాల్పులలో, నావికులసమ్మె కాల్పులలో చనిపోయినవారి సంఖ్య చేర్చలేదు.

అరెస్టయినవారి సంఖ్య కొన్నివేలుంటుంది. ఉదాహరణకు చూడండి: దక్షిణాదిరైల్వే (యస్. ఐ. ఆర్.) సమ్మెలో 1500 మంది అరెస్టయ్యారు; ధూలియా (మహారాష్ట్రం) దుస్తు కార్మికుల సమ్మెలో 400 మంది అరెస్టయ్యారు; న్యూఢిల్లీ 'విజయోత్సవం' ప్రదర్శనల్లో (మార్చి 46) 120; మధురలో 200 (46 డిసెం.) కాన్పూరులో (జనవరి 47) 1000 అరెస్టయ్యారు.

	చనిపోయిన వారు	గాయపడిన వారు		చనిపోయిన వారు	గాయపడిన వారు
గ్వాలియర్ (12-1-46)	17 (2 స్త్రీలు)	200	దక్షిణాది రైల్వే సమ్మె (5-8-46)	5	100 ,,
కలకత్తా (16-1-46)	2		కోలార్ బంగారుగనులు (4-11-46)	4	12
ఢాకా (27-3-46)	4	74	కోయంబత్తూర్ (11-11-46)	12 (2 స్త్రీలు)	50 పైగా
రత్లాం (16-7-46)	10	56	మధుర (11-11-46)	5	50 పైగా
అమళ్నేరు (27-8-46)	9	69	కాన్పూర్ (6-1-47)	8 (ఒక స్త్రీ)	50
మద్రాసు కార్పొరేషన్ సమ్మె (ఆగస్టు 46)	1	100 పైగా			

ఈ ఘటనలన్నిటిలోను ఒకచోటకూడా ఒక్క పోలీసుగూడా చనిపోయినట్టు వార్తలేదు.

(6 వ పేజీ తరువాయి)

[illegible]తుపాకిగుండ్లను ఎదుర్కోవలసి వస్తున్నది. లేని పక్షంలోతప్ప సమ్మెకు పూనుకొనేం[illegible] కార్మికులేమి బుద్ధితెలియని పసిపాపలు [illegible]. ప్రజల సౌకర్యాలకు ఇబ్బంది ఏర్పడని భావిస్తే, కార్మికుల కోర్కెలను [illegible]గీకరించి, సమ్మెలు లేకుండా చెయ్యాలి. [illegible]తేగాని ఈ నిర్బంధశాసనాలను చేయవలసిన అవసరంలేదు. ఈ కార్మిక తగాదా [illegible] వ్యతిరేకించడంలో జైళ్ళకు బలికావ[illegible] తుపాకి గుండ్లకు బలికావడానికి, [illegible]కాలనైనా త్యాగంచేయడానికి మేము [illegible] ఉన్నాము.

సమ్మెలు ఎవరో రెచ్చగొట్టినవి కాదు

కార్మికుల పోరాటాలు. సమ్మెలు [illegible] రెచ్చగొడుతున్నారని చేసే నీచ [illegible] కేవలం తమ నిర్బంధవిధానాన్ని [illegible]కునేందుకు చెప్పే సాకుమాత్రమే [illegible] స్పష్టపరుస్తున్నాను."

[illegible]ర్యవర్గ ఎన్నికలు

[illegible]అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెస్ [illegible]కవర్గంలోని దృఢసమైక్యతను రుజువు [illegible]ంది. 1100 మంది ప్రతినిధులు సమా[illegible] విచ్చేశారు ఈ ప్రతినిధులలో [illegible]దేశపు వివిధ ప్రదేశాలనుండి వచ్చిన [illegible]గ్రెసు, లీగు, కమ్యూనిస్టుపార్టీ ప్రముఖు[illegible].

[illegible] సమావేశంలో అన్ని పార్టీలకు [illegible]క కుదిరిందని ప్రకటిస్తూ మృణాల[illegible]మగారిలా అన్నారు: "ట్రేడ్ [illegible]యన్ కాంగ్రెసులో చీలికలు వస్తా[illegible]న్నవారి ఆశలు నిరాశలయ్యాయి."

తర్వాత వచ్చే సంవత్సరానికి కార్య[illegible]న్ని ప్రతిపాదిస్తూ ఎన్. ఎమ్. జోషీ [illegible] అన్నారు. "మన కార్యవర్గాన్ని ఎన్ను[illegible]డంలో, అందరి సహకారం దొరికేలాగా [illegible]ం చూడాలి. అప్పుడే మన సంస్థ సత్రి[illegible]ంగా కార్యక్రమాన్ని నడుపుకొన వీలవు[illegible]ంది. ఒక సహృదానానికి వచ్చినందుకు [illegible] గ్రూపుల నాయకులను నేను అభినం[illegible]న్నాను. ఇందువల్ల మన సంస్థలలం [illegible]మైక్యత రుజువయ్యాయి." తర్వాత [illegible] ఎన్. జోషీగారు క్రింది కార్యవర్గాన్ని [illegible] ప్రతిపాదించారు.

అధ్యక్షుడు: యస్. ఏ. డాంగే

ఉపాధ్యక్షులు: అఫ్తబ్ అలీ, ఎస్. ఎస్. [illegible]రాజ్కర్, ఆర్. ఎ. ఖేడ్గీకర్, కె. ఎన్. [illegible]గ్లీకర్, మహమ్మద్ యూసఫ్

ప్రధాన కార్యదర్శి: యన్. యం. జోషీ

సహాయ కార్యదర్శులు: కాంతా ముఖర్జీ, ఎన్.వి.ఫడ్కే, మానిక్ గాంధీ, దినకర్ దేశాయ్

కోశాధిపతి: పీటర్ అల్వారెజ్

ఈ ప్రతిపాదనను రణదివే బలపరచాడు సభ్యులు హర్షధ్వానాలతో ఆమోదించారు.

ఈ క్రింది తీర్మానాలుకూడ ఆమోదింపబడినవి.

బ్రిటిష్ కుట్రలే మతకలహాలకు కారణం

"ఒక మతంపై మరొక మతాన్ని పోటీ పెట్టి నాటకమాడే బ్రిటిష్ కుటిలనీతి ఫలితముగా మతకలహాలు చెలరేగాయి. గత ఆరు నెలలలోను మతకలహ జ్వాలలను రెచ్చగొడుతున్న నిరంకుశోద్యోగుల రాక్షస ప్రయత్నాలు బయటపడినవి. ఈ మత కలహాలు భారత స్వతంత్ర పోరాటాన్ని విచ్ఛిన్నం చేస్తాయని మేము అభిప్రాయపడుతున్నాము. కార్మికుల పోరాటాలకు, ఐక్యతకు ఇది పరమ విరుద్ధమైనది. కార్మికుల బలం ఇందులో సన్నగిల్లుతుంది. వారి సామ్రాజ్య వ్యతిరేక పోరాటం వీనిద్వారా కేవలం సోదరులమధ్య పోరాటంలోకి దిగిపోతుంది. కాబట్టి ఈ మతకలహ మాటని కార్మికులు తీవ్రంగా ఎదుర్కోవాలని కోరుతున్నాము."

పౌరహక్కులుండాలి

"మతకలహ పరిస్థితి ఉన్నదంటూ సభలపైన, ప్రదర్శనలపైన పెట్టిన నిషేధాలను రద్దుచేయాలి. పూర్వం కొట్లాటలు వచ్చినపుడల్లా కార్మికవర్గం శాంతిస్థాపకంగాపనిచేస్తూ వచ్చింది. మత సామరస్యానికి పాటుబడింది. కాబట్టి మత విద్వేషాలు రెచ్చగొట్టే యజమానుల విషపు ప్రచారాన్ని అరికట్టే అవకాశ ముండాలి. అందుకై ఈ నిషేధ ఉత్తరువులను ఉపసంహరించుకొని కార్మికసంఘ హక్కులను కాపాడాలి."

కార్మిక గృహ వసతి

"పరిశ్రమ కేంద్రాలలో కార్మికులకు నివాస వీలు లేకుండా పోతున్నది. ఇళ్ళకు కరవువేర్పడింది. ఇందువల్ల అనారోగ్యం, అంటురోగాలు, కుటుంబజీవనంలో విచ్ఛిన్నతలు, సాంఘిక సమస్యలు బయలుదేరుతున్నవి.

"ఈ విషయంలో కార్మికులకు ప్రాథమిక అవసరమైన ఇళ్ళ విషయంలో కూడ సౌకర్యం కలిగించలేకపోతున్నందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఖండిస్తున్నాము.

(మిగతా 11 వ పేజీలో)

ప్రభుత్వ నిర్బంధవిధానం మితిమీరుతున్నది

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్

సమావేశంలో కార్యదర్శి నివేదిక

కలకత్తా, ఫిబ్రవరి 16

ఈరోజు కలకత్తాలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభ 22వార్షిక సమావేశం జరుగుతున్నది. అందులో ఈసంవత్సరం జరిగిన కార్యకలాపాలను గూర్చి ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి యన్. యం. జోషీ ఒక నివేదికను సమర్పించారు. అందులోని భాగాల నిక్కడ ఇస్తున్నాము.

"గడచిన సమావేశం మదరాసులో 1945 జనవరిలో జరిగి రెండేళ్ళయింది. ఈ రెండేళ్ళలో ఎన్నో మహత్తర సంఘటనలు జరిగాయి. ఫాసిస్టు శక్తులు సంపూర్ణ పరాజయంచెందాయి. శాంతి స్వతంత్ర సౌభాగ్యాలకోసం మిత్రరాజ్యసమితి ఏర్పడింది. ప్రపంచ చరిత్రలో తొలిసారిగ ప్రపంచ కార్మిక సమాఖ్య (వరల్డ్ ఫెడరేషన్ అఫ్ ట్రేడ్‌యూనియన్స్) ఏర్పడింది. ఆశియా ప్రజలు పురోగమిస్తున్నారు. ప్రతి చోటా స్వతంత్ర పోరాటం దిన కార్యక్రమంలో ప్రథమస్థాన మాక్రమిస్తున్నది.

జీవిత ప్రమాణం పెరిగిపోతోంది

"ఈ రెండేండ్లలో ప్రజలు ముఖ్యంగా కార్మికవర్గం చాలా బాధలకు లోనైనది జీవిత పరిమాణం విపరీతంగా పెరిగింది. యీ జీవిత వ్యయం తగ్గించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

"కార్మికులకిస్తున్న కరువు భత్యాలు యేమాత్రం చాలడంలేదు. జీవిత ప్రమాణానికి అనుగుణంగా వీటినివ్వడంలేదు. ఈదృష్టితో లెక్కవేసినట్లయితే పరిశ్రమలలోని కార్మికుల జీతాలు నూటికి 20 నుండి 60 వంతుల దాక తగ్గిపోయాయి. ఇక దొంగ వర్తకం వున్నదన్న సత్యాన్ని గమనిస్తే కార్మికుని జీవిత వ్యయమెంత పెచ్చు పెరిగిపోయిందో తెలుస్తుంది

మంత్రులపై పెట్టుకున్న ఆశలు ఫలించలేదు

"ప్రజలకుబాధ్యతవహించే మంత్రివర్గాలు రాష్ట్రాలలో ఏర్పడడంతో, తామిక కష్టాల నుండి గట్టెక్కవచ్చుగదా అని కార్మికులెంతో ఆశపడ్డారు. దురదృష్టవశాత్తు ఆ ఆశలింకా ఫలించలేదు.

"కార్మికుల సహాయార్థం వెంటనే ఏమీ కొన్ని కష్టనివారణచర్యలకు పూనుకోకుండా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని విచారణ కమిటీలను నియమించాయి. నెలలు గడచిపోయినవి. కాని ఆ కమిటీల నివేదిక లింకా వెలువడలేదు. మరి ధరలేమో విపరీతంగా పెరిగిపోతున్నవి. జీవితం దుర్భరమై కార్మికులలో అసంతృప్తి పెచ్చుపెరిగింది.

నిర్బంధ విధానంతో అసంతృప్తిని అరికట్టాలని ప్రయత్నం

"చాల రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులలోని ఈ అసంతృప్తిని అణచేందుకు నిర్బంధ శాసనాలు చేయ సాగారు. నోటీసివ్వకుండా సమ్మెచేయరాదని మధ్యవర్తి పరిష్కారం విధిగా అంగీకరించాలని, ఆ మధ్యవర్తి విచారణ సాగే కాలంలో సమ్మెలు చేయడం అక్రమమని ఏవేవో బిల్లులు తెచ్చారు.

కేంద్ర ప్రభుత్వం భారత రక్షణ చట్టం ప్రకారం నోటీసు ఇవ్వకుండా సమ్మె చేయరాదని నిషేధాన్ని ఆరునెలలవరకు (అక్టోబరు 16 నుండి మార్చి 1947) అమలుపరిగింది. ఈరోగా సమ్మెహక్కును పరిమితం చేసే బిల్లును ఆ హక్కును నిర్మూలించేందుకు ప్రవేశపెట్టింది.

యాభైలక్షలమంది ఉద్యోగానికి స్వస్తి

"నేటి కార్మికుల అసంతృప్తికి కారణమేమో మనం పరిశీలించినట్లయితే భారత ఆర్థిక సమస్యలలోని మార్పేమిటో తెలియవస్తుంది. ప్రభుత్వం పనిమంది తొలగిస్తారన్న ప్రమాదం, యాభైలక్షల కార్మికులను ఈరోజు కలవరపెట్టుతున్నది.

"ఇందుతోపాటు చాలీచాలని జీతాలు, జీవిత వ్యయాధిక్యతకు సరిపడని కరువు భత్యం, మరీ అధ్వాన్నంగా ఉన్న గృహవసతి ఇవన్నీ సమ్మెలకు దారితీస్తున్నవి.

సమ్మెల వెల్లువ

"ఈదినదిన ప్రవర్ధమానమవుతున్న అసంతృప్తి మహత్తరమైన సమ్మెల వెల్లువ రూపం దాల్చింది. మిల్లులలో, ఫ్యాక్టరీలలో వర్కుషాపులలో. ముద్రాలయాల్లో, కార్యాలయాల్లో, బ్యాంకులలో. పాఠశాలలో. విద్యుచ్ఛక్తిశాఖలో. రైల్వేలలో, బస్సులలో. కడకు ప్రభుత్వశాఖలలో కూడ ఈ సమ్మెలు వ్యాపించాయి.

"ఈ సమ్మెలు కేవలం ఫ్యాక్టరీలతో ఆగక మునిసిపల్ కార్మికుల సంఘటిత శక్తిలో కూడ తల చూపాయి. వ్యవసాయ కార్మికులుకూడా ఇందులో చేరుతున్నారు.

"1940 లో జరిగిన సమ్మెల మొత్తం సంఖ్యకన్నా (1946 జనవరి - సెప్టెంబరు) మొదటి తొమ్మిదినెలలలో నాలుగు రెట్లు ఎక్కువ సమ్మెలు - 1466 జరిగాయి. ఈ సమ్మెలలో 17,37,462 మంది - కార్మికులు పాల్గొన్నారు. ఈ సంఖ్యలో స్వదేశసంస్థానాలలో జరిగిన సమ్మెలు చేరలేదు. అంతే కాక మూడువారాలపాటు పోస్టల్‌కార్మికులు జరిపిన సర్వవ్యాపిత సమ్మె, వారికి సానుభూతిని తెలుపుతూ లక్షలకొలది కార్మికులు జరిపిన ఒకరోజు సర్వవ్యాపితసమ్మె ఇందులో చేరలేదు. దక్షిణాది (ఎస్. ఐ. ఆర్) రైల్వే కార్మికులు 40 వేలమంది జరిపిన సమ్మె కూడ ఇందులో చేరలేదు.

"పై 1466 సమ్మెలలో 550 సమ్మెలు జీతాలు భత్యాలు ఎక్కువ చేయాలనే కోరిక మీదనే జరిగాయి.

ప్రభుత్వ దమననీతి ప్రయోగపరంపర

బొంబాయి, సి. పి., మద్రాసు, యు. పి., వంజాబు ప్రభుత్వాలు చాల నిర్బంధ శాసనాలు చేశాయి — వున్న నిర్బంధ శాసనాలను సవరణచేశాయి. ఈ శాసనాల్ని, ఆర్డినెన్సుద్వారా అరెస్టు చేయడానికి విచారణ లేకుండా డిటైన్ చేయడానికి, ఏ ప్రదేశం నుండి గాని, ఎవరినైనా వెళ్ళగొట్టేందుకు పోలీసులకు కావలసిన అధికారాలువచ్చాయి.

"బొంబాయి ప్రభుత్వం ఖాందేశ్‌లోని మూడు బట్టల మిల్లుల యూనియన్‌లలోని అధ్యక్ష, కార్యదర్శులందరిని ఆప్రాంతంలో వుండరాదని నిషేధిస్తూ ఉత్తరువులు జారీ చేసింది. కొందరిని బొంబాయి రాష్ట్రంలోకి రెండేండ్లు ప్రవేశించరాదని నిషేధించింది.

"సి. పి. ప్రభుత్వం ఎందరినో ట్రేడ్ యూనియన్ నాయకులను [illegible] "సమ్మెలను రెచ్చగొడుతున్నారన్న" సాకుపై మూడు నెలలకుపైగా జైళ్ళలో నిర్బంధించింది.

"ఢిల్లీలో ఎందరోకార్మికసంఘసేవకులపై ఏదోఒక నేరంమీద కేసులు పెడుతున్నారు.

"మదరాసు ప్రభుత్వం ఊహాతీతమైన నేరాలుమోపి, పి. రామమూర్తి (అఖిలభారత ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌సభ్యుడు) మదరాసురాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రధానకార్యదర్శి పి. బాలచంద్ర మీనన్ మొదలైన ఎందరో ప్రముఖ కార్మికనాయకులను అరెస్టు చేసింది. మరింక ఎందరో కార్మికసంఘ నాయకులను విచారణలేకుండా 'డిటైన్' చేసింది."

సమ్మెల ముమ్మరం

సంవత్సరం	సమ్మెలు	పాల్గొన్న కార్మికులు	నష్టపడిన రోజులు
1939	406	4,09,184	49,92,795
1940	322	4,52,539	75,77,281
1941	359	2,91,054	33,30,503
1942	694	7,72,653	57,79,965
1943	716	5,25,088	23,42,287
1944	658	5,50,015	34,47,306
1945	848	7,82,192	33,40,892
1946 జనవరి నుండి సెప్టెంబరు వరకు	1466	17,37,462	89,62,356

★

ట్రేడ్‌యూనియన్ల అభివృద్ధి

సంవత్సరం	అనుబంధం ట్రేడ్‌యూనియన్లకు	మొత్తం సభ్యత్వం
1945	401	4,61,915
1946	608	7,26,439

సంస్థానాధీశులను బుజ్జగించడానికై కాంగ్రెస్-లీగుల తపన

న్యూఢిల్లీలో సంస్థానాధీశుల సమావేశంపై చేసిన తీర్మానాలు నిజంగా జాతీయోద్యమానికి ఒకసవాలు. మీరెంత తన్నుకున్నాసరే. సంస్థానాలు బ్రిటిష్ వాళ్ళకి పెట్టనికోటల్లా ఉపయోగ పడవలసిందే నన్నట్లు వారు తీర్మానాలు చేశారు.

కాని, కాంగ్రెసు ఆసవాలును ఎదుర్కోలేక పోయింది. రాజ్యాంగ సభలో సంస్థానాలకు సంబంధించిన విషయాలలో ఐక్యం తీసుకుంటూన్న కె. ఎమ్. మున్షీ సంస్థానాధీశుల 93 వోట్లూ కాంగ్రెసుకు రాకపోతాయేమోనన్నట్టు వ్యవహరించాడు.

అభయ ప్రదానం

రాజ్యాంగసభ కర్తవ్యాలను గురించి తీర్మానంమీద పండిట్ నెహ్రూ చెప్పిన మాటలు సంస్థానాధీశుల్ని అదరగొట్టేవేమోననిమున్షీపెద్దప్రకటనచేశాడు "రాజ్యాంగ సభ నిర్ణయాలననుసరించి" అంటూ నెహ్రూ చెప్పిన దానికి భయపడనక్కరలేదనీ దాని అర్థం "ఉభయుల అంగీకారాన్ని అనుసరించియే"ననీ మున్షీవారికి అభయం ఇచ్చాడు.

సంస్థానాధీశులకు కావలసింది ఆదే. వారి దుర్మార్గపరిపాలన విషయం ఎవ్వరు ఎత్తకూడదనేగా వారి అభిప్రాయం ?

ప్రజా ప్రతినిధులని చెప్పలేదు

"భారత సంస్థాన ప్రతినిధులతో సంప్రదించడానికై" అంటూ నెహ్రూ తీర్మానంలోని మాట సంస్థానాధీశులకు బెదురుపుట్టిస్తాయేమోనని వెంటనే మున్షీ ఇల్లా చెప్పాడు :

"ప్రజామండలుల, సంస్థాన ప్రజా సమితుల ప్రతినిధులతో సంప్రదించాలనే భావం దానిలో లేదు" (టైమ్సు ఆఫ్ ఇండియా, జనవరి, 30)

సంస్థానాధీశులకు కావలసింది కూడా ఇదేగాదూ ?

సంస్థానాధీశులు లీగ్‌తో ఎక్కడ చేరుతారో అనే భయంతో జాతీయ పత్రికలుకూడా వారికి హామీలు ఇవ్వడం మొదలుపెట్టాయి.

"సంస్థానాధీశులు పోవాలంటూ బాధ్యతగల వ్యక్తులు అనడం మేము ఎరగం"—అంటూ బొంబాయి క్రానికల్ ఫిబ్రవరి 2 న వ్రాసింది.

ఈవిధంగా సంస్థానాధీశులకు కోపం తెప్పించగూడదనే ఆతురతతో క్రానికల్ షేక్‌అబ్దుల్లావంటి నాయకుల్ని బాధ్యత నెరుగనివారుగా జమకట్టేసింది.

అతివాద పత్రికలుకూడా

అప్పుడప్పుడు అతివాదాభిప్రాయాలు ప్రకటిస్తూవుండే ఫ్రీ ప్రెస్ జర్నల్ కూడా జనవరి 31 న సంస్థానాధీశులను దువ్వుతూ 'సంపాదకీయం' వ్రాసింది. మీరు రాజ్యాంగసభలో ఇంకా కూర్చోలేదుగనక అల్లా భయపడుతున్నారు. గాని, నిజంగా కూర్చునివుంటే మీరు తెచ్చిన సూచనలను మీకంటే బాగా వారు బలపరుస్తున్నారని తెలుస్తుంది అంటూ సంస్థానాధీశులను ఊరడించింది.

సంస్థానాధీశుల తీర్మానం "వారి అధిక జాగ్రత్తను తెలుపుతూంది"ని పొగుడుతూ బిర్లాగారి హిందూస్థాన్ ఇల్లా వ్రాసింది :

"బ్రిటిష్ ప్లానును సంస్థానాధీశులు ఒకమూల అంగీకరిస్తున్నామంటూ, రెండోవేషన రాజ్యాంగసభలో అన్ని పార్టీలూ చేరాలంటూ పట్టుపట్టడం ఏమీ బాగాలేదు."

రాజ్యాంగసభలో చేరడం సంస్థానాధీశులకే లాభం అనీ. అడ్డుపుల్లలు వేస్తూన్న లీగుపక్క చేరకండనీ బాహాటంగా చెబుతూ అనేక జాతీయ పత్రికలు వ్రాశాయి.

చివరకు కాంగ్రెసు రాజీపంథా ఎక్కడికి దారితీసింది. సర్వాధికారాలు కావాలనీ. స్వతంత్రం కావాలనీ అనకండి సంస్థానాధీశులు బెదురుతున్నారు. అనే దశకి వచ్చాం.

లీగు వేపునుండి

స్థానాధీశులు చేసిన తీర్మానాలకు లీగు పత్రికలు ఉబ్బితబ్బిబ్బయి పోయాయి. రాజ్యాంగసభకు దూరంగా ఉండాలని వారుచేసిన తీర్మానానికి ఆనందపరవశమై పోయింది 'డాన్' పత్రిక. ముస్లిం ప్రజాసామాన్యం యొక్క అభివృద్ధికోసమై పోరాడుతున్నామన్న లీగు వర్గాలకు సంస్థానాలలో నానా అగచాట్లు పడుతూన్న ముస్లిం రైతుల, ప్రజల క్షేమానికి సంస్థానాల పద్ధతి అంతరించడం అవసరమనిపించ లేదు.

పైగా బొంబాయిలో లీగు దినపత్రిక 'ఇంక్విలాబ్' సిగ్గువిడియాలు విడిచి సంస్థానాధీశుల భుజంమీద చేయివేసి, ఇల్లా వ్రాసింది.

"ఇంతవరకు వారు తటస్థంగా వున్నారు. కాని కాంగ్రెసు దాడి వారిని తప్పనిసరిగా యుద్ధరంగంలోకి ఈడ్చింది."

కాంగ్రెసుతో పోరాడేటందుకు లీగుతో సంస్థానాధీశులు చేరితే వారి సర్వాధికారిత్వం రక్షిస్తామనే హామీలిస్తూ పత్రికలు వ్రాసాయి.

ప్రజాద్రోహం

ఇవన్నీచూస్తే సంస్థానాధీశులను తమ తమ వేపులకు లాగుకోవాలని కాంగ్రెసు - లీగులు అభిమానం విడిచి పరుగు లెడుతున్నాయని ప్రతివాడికీ అర్థం అవుతుంది.

ఈ దశలో సంస్థానాధీశులపాత్ర ఎలావుంటుందో అందరికీ స్పష్టమే. జనవరి 31 న సంస్థానాధీశుల తీర్మానాలను అభినందిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పత్రిక టైమ్సు ప్రధాన వ్యాసం వ్రాసింది. సంస్థానాధీశులతో సంధి కుదుర్చుకోకపోతే రాజ్యాంగసభతయారుచేసే రాజ్యాంగం అసంపూర్ణం వుంటుందంది. అంటేదానిఅర్థం'కాంగ్రెసు సంస్థానాధీశుల పాదాలకు తలవంచకపోతే మీ రాజ్యాంగాన్ని అంగీకరించము'అనే కాదూ ?

ఈ సందర్భంలో కాస్త అభిమానమున్న దేశభక్తుడివ్వగల సమాధానం ఒక్కటే.

"పొండోయ్. మీ బెదిరింపు ఏమిటి వాళ్ళ వ్యవహారం ఏదో మా ప్రజలు చక్కబెట్టగలరులే" అని

కాని మన నాయకులు అటువంటి సమాధానాలు యివ్వనేలేదు. వారు తలవంచి ఎట్టకేలకు సంస్థానాధీశుల బెదురు పోగొట్టారు. "అంటే వారు కోరిన అమానుషమైన కోరికలకు తలవంచి ప్రజల ఆశలు నిరాశలు చేశారు.

బ్రిటిష్‌వాళ్ల ప్రణాళిక అక్షరశః అమలు జరుగుతూంది. అదికూడా వారు కోరిన పద్ధతులలోనే అమలు జరుగుతూంది. ఒకిమారు దానికి తలవొగ్గాక స్వతంత్రత మాట ఎత్తటం వియోగం :

సింగరేణి బొగ్గు కార్మికులపై నైజాం సైనికుల దండయాత్ర

నాయకుల అరెస్టుకు 15 వేలమంది కార్మికుల ప్రతిఘటన

నిజాం రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనులు 60 సంవత్సరాలుగా స్కాటిష్ పెట్టుబడి దారుల క్రింద నడువబడుతూ వున్నాయి. గనులలో పనిచేసే కార్మికుల సంఖ్య 18 వేలు. కార్మికులు ఈ 60 సంవత్సరాలనుండి అనేక బాధలు అనుభవించారు. కంట్రాక్టు పద్ధతి, లంచగొండితనం, క్రూర నిర్బంధ విధానం కార్మికుల రక్తాన్ని పూర్తిగా హరించి శల్యాలు చేసివైచినవి

ఈ బాధలు భరించలేక కార్మికులు తమ కష్టాలను ప్రభుత్వమునకు తెలుపుకొనుచు ఆందోళన చేయ నారంభించారు. ప్రభుత్వం అశ్రద్ధ చేసింది. కార్మికులు తమ సంఘటిత శక్తితో రెండు సంవత్సరముల క్రితం తమ యూనియన్‌ను స్థాపించుకొని తద్వారా తమ కష్టములను పోగొట్టుకొన సమకట్టారు.

విచారణ కమిటీ

ప్రభుత్వం యూనియన్ స్థాపించిన మూడు మాసములకే దిగివచ్చి ఒక విచారణ కమిటీని పంపినది. ఆ కమిటీ కార్మికుల కష్టాలు విచారించి యూనియన్‌ను గుర్తించునటుల మేనేజిమెంటుతో వొప్పించి, కార్మికుల కష్టాలు తొలగిస్తామని. శాంతముగా యుండవలసినదని హామీయిచ్చి వెళ్ళినది. విచారణ కమిటీ వెళ్ళి రెండో సంవత్సరము గడుస్తూ యున్నప్పటికి ప్రభుత్వము రిపోర్టును ప్రకటించేదు సరిగదా, కార్మికుల కష్టాలను ఏ మాత్రము తొలగించలేదు. యీ విషయమై కార్మికులు తమ యూనియన్ ద్వారా యెన్ని పర్యాయములు తెలుపుకున్నప్పటికి నిర్లక్ష్యము చేసినది. కాని, విచారణ కమిటీ ప్రభుత్వానికి పంపిన నివేదిక ద్వారా కొద్ది సౌకర్యాలను సిఫారసుచేసినట్లు తెలుస్తూ యున్నది. అందులో కొన్ని మచ్చుకు :— కార్మికులందరకు 100 కి 12½ జీతాలు పెంచాలి. సంవత్సరానికి వుచితంగా రెండు జతల దుస్తులివ్వాలి. కంట్రాక్టు పద్ధతి పూర్తిగా రద్దుచేయాలి. పనికి వెళ్ళే టప్పుడు కార్మికులకు టీ సప్లయి చేయాలి. మంచి ఇండ్లను మూడు సంవత్సరాలలో కట్టించియివ్వాలి — అని సిఫార్సులు చేసింది. యీ కొద్దిపాటి సౌకర్యములు చేయకపోయినప్పటికి కార్మికుల ఆందోళన ఫలితంగా కాంట్రాక్టుపద్ధతి మాత్రము చాల వరకు తొలగించబడ్డది. కార్మికులు గొప్ప ఓర్పుతో అనేక మాసాలు కష్టాలు భరిస్తూ న్యాయసమ్మతంగా ఆందోళన చేస్తూ వచ్చారు. నానాటికెదురెట్లు జీవిత పరిమాణం పెరిగిన. యీ రోజులలో మేనేజిమెంటు యిచ్చిన కొద్దిపాటి యుద్ధ అలవెన్సు, చౌకధాన్య సప్లయి కార్మికుల దుస్థితిని తొలగించలేకపోయినది. కార్మికుల ముఖ్య కోర్కెలైన జీతాలు పెరుగుదల, ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటీ, సిక్కులీవులు, మొదలగు సౌకర్యాలు యేమాత్రము కలుగజేయలేదు.

ప్రభుత్వము మేనేజిమెంటు యెంత నిర్లక్ష్యము చేసినప్పటికి యూనియను నాయకులు కార్మికులు వుత్పత్తి కుంటుపడకుండా కాపాడుతూ వచ్చారు.

కంపెనీలో జరిగే అక్రమాలను లంచగొండితనము, దొంగతనములను యెప్పటికప్పుడు మేనేజిమెంటుకు చూపించి అనేక లక్షల రూపాయల అనవసరపు ఖర్చులను అరికట్టించాడు. వుత్పత్తి పెరుగుటకు అనేక సలహాలు యిచ్చారు. కార్మికుల కొరతను గురించి మేనేజిమెంటు చెబితే, కావలసినంత మంది కార్మికులను రామే రిక్రూటుచేసి రప్పిస్తామని యూనియన్ నాయకులు మేనేజిమెంటును కోరారు. కాని వీటన్నిటిని త్రోసిపుచ్చి మేనేజిమెంటే వుత్పత్తిని కుంటుపరుస్తూ వచ్చింది. ఈ ప్రవర్తనను యూనియన్ నాయకులు యెప్పటికప్పుడు బహిరంగపరుస్తూ వచ్చారు. ప్రభుత్వముకూడా మౌనము వహించినది. పైగా యిప్పుడు వుత్పత్తి పడిపోయినదని, దానిని అధిగంజేయు దానికి కంట్రాక్టు పద్ధతిని అమలు జరపాలి. మేనేజిమెంటు వాదన. కంట్రాక్టు పద్ధతిని అమలు జరిపినట్లయితే కార్మికులకు అన్యాయం జరుగుతుందని యూనియన్ చెప్పింది. ఈ కంట్రాక్టు పద్ధతిని రద్దుచేయాలని రాయల్ లేబర్‌కమిషన్, మొన్నమొన్ననే బొగ్గుకార్మికుల కష్టాలను విచారించుటకు పంపిన నైజాం విచారణ కమిటీగూడ సిఫార్సులుచేశాయి. ఇంతేగాదు. 1945 సంవత్సరములోని బొగ్గువుత్పత్తికన్న 1946 సం॥ లో బొగ్గువుత్పత్తి అధికం అయింది.

యజమానుల సర్కార్ పన్నాగం

ఈ సంగతిని మేనేజిమెంటు మరుగుపరచింది రెండుసంవత్సరాలు ఆందోళన చేసినా తమ కోర్కెలు మేనేజిమెంటు వొప్పుకోలేదని కార్మికులలో అసంతృప్తి చెలరేగింది. రోజు రోజుకు పెరిగే ధరలకు సరిపొయ్యే జీతాలు తమకు యివ్వలేదని కార్మికులు గుర్తించారు. తమ జీతాలు పెంచమని, ఆహార వస్తువులు చౌక ధరలకు అమ్మించాలని కార్మికులు పై అధికారులకు తెలుపుకున్నారు. ఇవన్నీ యూనియన్ బలం వల్లనే జరుగుతున్నాయని, యూనియన్ నాయకుల నరెస్టుచేసి యూనియన్‌ను దెబ్బగొట్టితే కాని కార్మికులు లొంగిపోరని ప్రభుత్వమూ, యజమానులూ తలచారు. అందరు అసహ్యించుకొన్న కంట్రాక్టు పద్ధతిని కార్మికులమీద రుద్ది యథాప్రకారం మధ్యయుగాలనాటి దోపిడీని సాగించుదామని మేనేజిమెంటు కంట్రాక్టుల పన్నాగం. యీపన్నాగానికి సర్కారుమద్దతు యిచ్చింది.

నాయకులపై దాడి

12 వ తేదీ ఉదయం ఆరుగంటలకు కొత్తగూడెం బొగ్గుకార్మికుల యూనియన్ ఆఫీసుకు ఒక సబ్‌యిన్‌స్పెక్టరు, వల్లరు కానిస్టేబుళ్ళు వచ్చారు. అక్కడ నిద్రించుతున్న యూనియన్ ప్రెసిడెంటు డి. శేషగిరి రావుగారిని. ఆఫీసు కార్యదర్శి వి. సత్యనారాయణరావుగారినిలేపి, పోలీసు స్టేషన్‌లో ఉన్న డి. యస్. పి. వద్దకు రమ్మనికోరారు. అక్కడికి రావలసిన అవసరం లేదని, తమకు యితరవిధంగా చాలా పనులున్నాయని వారు జవాబుచెప్పారు. "అయితే మిమ్మల్ని అరెస్టుచేశాను రండి" అని ఇనస్పెక్టరు దబాయించాడు. అరెస్టువారెంటు చూపవలసిందని కార్మికనాయకులు కోరారు. అతడు చూపలేకపోయాడు.

ఇంతలో ఈవార్త గనులలోకి పోతున్న కార్మికులకు తెలిసింది. అందరూ పనిమాని వేశారు. వర్కుషాప్, హెడాఫీసులలో పని మానివేశారు. యూనియన్ ఆఫీసుకువచ్చారు. వందలకొలది కార్మిక స్త్రీలతోసహా, పదిపన్నెండువేలమంది కార్మికులు గుమిగూడి తమ నాయకులను విడుదల చేయవలసిందని కోరారు.

ఇంతలో లారీనిండా రిజర్వు పోలీసులు వచ్చారు. కాని కార్మిక నాయకులను అరెస్టు చేయలేకపోయారు. అంతకుముందే వారు పోలీసుల బారి పడకుండా వెళ్ళిపోయారు.

కార్మికులంతా యూనియన్ ఆఫీసును విడిచిపెట్టాక 12 గంటలకు రెండు లారీలలో మిలిటరీవాళ్లు బాయొనెట్‌లలో ఉన్న తుపాకులను గురిపెట్టి యూనియన్ ఆఫీసుమైన, చుట్టుపక్కల ఉన్న కార్మికుల ఇండ్లపైన దాడి చేశారు. ఈసారి కూడా ఎట్టి వారెంటు చూపలేదు.

ఈ వార్త తెలుసుకొని వేలకొలది స్త్రీకార్మికులు చంటిబిడ్డలను చంకనవేసుకొని ఆఫీసు ముందుకు వచ్చారు. మొత్తం కార్మికులంతా 15 వేలమంది ప్రోగయ్యారు. పోలీసుల వారంటు లేకుండా అకారణ గా చేస్తున్న దాడులకు అసమ్మతి తెలిపారు అప్పటికైనా జరగలేదు. సాయంత్రంవరకు కార్మికులు ఆఫీసువద్దనేవుండి తర్వాతవె(ళ్ళి)పోయారు.

మిలిటరీ రాజ్యం

13 వ తేదీ రాత్రి కొమ్మిరెడ్డి గండ్ల యూనియన్ వర్కింగుకమిటీ సభ్యులైన కామ్రేడ్ హీరాలాల్, బెస్తా రాజన్న, రామ్‌సింగ్, వి. రాజేశ్వరరావు గార్లను అరెస్టుచేశారు. పోలీసు జులుమును ఎదిరించిన యూనియన్ వలంటీరు రాములును అరెస్టుచేసి సబిన్‌స్పెక్టరు అమానుషంగా కొట్టాడు. వంగా యెంకటి అనే మరో కార్మికుని కూడా అరెస్టుచేశారు. యూనియన్ సహాయ కార్యదర్శి వెంకట నారాయణగారి కోసమూ, వర్కింగ్‌కమిటీ సభ్యుడు కో. రామస్వామిగారి కోసమూ సోదా చేశారు వారు దొరకలేదు. అరెస్టుచేసిన వారిని ఎక్కడికి తీసుకొనివెళ్ళారో తెలియదు. మిలిటరీవాళ్ళు ఆరోజువనే 16 లారీలు రెండు మెషినగన్‌లు, వైర్లెస్ సెట్లతో స్టేషన్ పోలీసుస్టేషన్‌వద్ద దిగారు. ఆదివరకు వాళ్ళు గాక 250 మంది కొత్తగా రిజర్వు పోలీసులు దిగారు.

కార్మికులను భయభ్రాంతులను చేయడానికి లారీలలోను, మోటారు సైకిళ్ళమీద దళాలుగా సైనికులు ప్రదర్శనలు చేశారు.

సమ్మె

పోలీసుల దౌర్జన్యాలను నిరసించుతూ కార్మికనాయకుల అరెస్టుకు అసమ్మతి తెలుపుతూ 14 వ తేదీన కార్మికులు సమ్మెచేశారు 145 వ సెక్షన్ (ఇక్కడి 144 లాంటిది) ప్రకటించబడింది. ప్రదర్శనం చేస్తున్న కార్మికులపై బాష్పవాయువు ప్రయోగింపబడింది.

15 వ తేదీవరకు ఇంకా సమ్మెసాగుతూ వుంది. రామవరం (కొత్తగూడెం సమీపంలోని మరో బొగ్గుగనుల కేంద్రం) కొత్తగూడెముల మధ్య ఒక ప్రదేశంనుండి మరో ప్రదేశానికి కార్మికులను వెళ్ళనీయకుండా మిలిటరీ పట్టవేసింది. రామవరంలో కార్మికుల యిండ్లలో దూరి 20 మంది కార్మికులను బలవంతంగా లారీలలో ఎక్కించుకుపోయారు. స్త్రీలను విపరీతంగా కొట్టారు "మీరు పనిలోకి వెళ్ళకపోతే జీతాలేకాదు రేషనుకూడా రాదు" అంటూ రేషన్ ఆఫీసరు చేత బెదురు పెట్టించారు.

ఇపుడే హైద్రాబాద్ కొత్త రాజ్యాంగసభ ఏర్పాటుకు ముందు సర్ మీర్జా యిస్మాయిల్ ప్రభుత్వంక్రింద కార్మికులకు జరిగిన గొప్ప మేళ్లు

తెలంగాణాలో రైతాంగాన్ని సైనిక దౌర్జన్యంతో అణచివేయాలని ప్రయత్నించిన నైజాం ప్రభుత్వం ఇప్పుడు కార్మికులపై దిగింది. 60 ఏండ్లనుండి నిరాఘాటంగా దోపిడీకి గురియైన బొగ్గు కార్మికులు యూనియన్‌ను స్థాపించుకొని తమ హక్కులకోసం పోరాడుతున్నారు. అందరిచేత అసహ్యించుకొనబడే కంట్రాక్టు పద్ధతిని కార్మికులపై రుద్దాలని చూసిన ప్రభుత్వమూ చేస్తున్న కుట్రను ఎదిరించుతున్నారనే ఈ యూనియన్‌ను అణచివేయాలని ప్రభుత్వం నిష్ఠురంగా పూనుకుంది.

ఆంధ్ర మహిళలలో అపూర్వ చైతన్యం

చిలువూరులో 20 వేల ప్రజాసమీకరణ

ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభ

"మన జాతి కోసమై
మన హక్కు కోసమై
మన యూనిసీరాణి మరణించినది తల్లి
జీవచ్ఛవమ్ముపై జీవింపనేటికని
ఝాన్సీమహారాణి సందేశ మిచ్చింది
మనకామె తోబుట్టువమ్మా!
స్వాతంత్ర్యకాంక్షతో చచ్చిపోయినదామె
నాతిగౌరవ యశఃకాంతి భద్రతలను
కాపాడుకొన మనకు కర్తవ్యమున్నది॥

అనే ఉజ్వల సందేశంతో ఈ నెల 15, 16 వ తేదీలలో తెనాలి తాలూకా చిలువూరులో డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ ప్రథమ మహాసభ ప్రారంభమయింది.

మహిళలకు గుంటూరుజిల్లా మహిళాసంఘ అధ్యక్షురాలు శ్రీమతి మోటూరి ఉదయంగారి ఆధ్వర్యాన ఆహ్వానసంఘం ఏర్పడింది. మహాసభను దిగ్విజయంగా జరపడానికి ఏర్పాట్లుచేశారు. చిలువూరు స్టేషనుకు ఎదురుగా రెండు యకరాల ప్రదేశంలో మహాసభ పెండాలును నిర్మించారు.

సభాస్థలానికి "వీరేశలింగం నగర్" అను పేరుపెట్టి తెలుగుదేశానికి యుగపురుషుడై మహిళాలోకానికి ఎంతో సేవచేసిన కందుకూరి వీరేశలింగం గారికి ఆంధ్రమహిళలు తమ జోహారు లర్పించారు. నగరం సింహద్వారానికి "తెలంగాణ వీరాంగనల" పేరుపెట్టి వారిని స్మరించారు. సింహద్వారం గేటు చూడగానే నైజాం నాజీ పరిపాలనకు వ్యతిరేకంగా, అకుంఠిత ధైర్యసాహసాలతో పోరాడిన తెలంగాణా వీరనారీమణులు కండ్లకు కనపడేటట్టు చిత్రకారుడు చిత్రించి నూతనోత్తేజం కలిగించాడు. నగరంలోని ఇతర ద్వారములకు "కల్పనా" "విజయలక్ష్మి" మొదలగు నాయకురాండ్ర పేర్లుపెట్టి రమ్యంగా అలంకరించారు.

చిలువూరు ఆతిథ్యం

మహాసభకు ఆంధ్రలో వివిధ జిల్లాల నుండి 450మంది ప్రతినిధులువిచ్చేశారు 16 వ తేదీన ఉదయం నుండీ వివిధ దేశాలనుండి స్త్రీలు తండోపతండాలుగా రాసాగారు. ఇన్ని వేలమంది తమగ్రామములో సభ జరుపుకోవడానికి రావడం చూసి చిలువూరు గ్రామస్థులు ఉప్పొంగిపోయారు. అతిథులను యథాశక్తి సత్కరించడానికి నిశ్చయించుకొన్నారు. కాంగ్రెసు, కమ్యూనిస్టువిభేదాలు అవతల పెట్టారు. మహాసభకువచ్చిన ప్రతినిధులకు బసలేర్పాటుచేశారు. ఈ కరువు రోజులలో ప్రేక్షకులందరికీ ఉచితంగా భోజనాలు పెట్టారు. అతిథిసత్కారానికి పేరుపడిన పూర్వ సంప్రదాయాన్ని నిలబెట్టారు.

బ్రహ్మాండమైన వూరేగింపు

సాయంత్రం 4½ గంటలకు పదిహేనువందల స్త్రీలతో గొప్పఊరేగింపు బైలుదేరింది. 'స్వాతంత్ర్యం—శాంతి—అభ్యుదయ' పతాకాలతో మహిళాసంఘ నినాదాలు తెలిపే బానర్లతో "స్వతంత్రభారత్ కిజై" "మహిళాసంఘానికిజై" "బ్రిటిష్ సామ్రాజ్యవాదంనశించాలి" "పౌరహక్కులను మంటగలిపే ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలి" మొదలగు నినాదాలు మిన్నుముట్టేట్లు బారులుతీరి నడుస్తుంటే ప్రేక్షకులు వుప్పొంగిపోయారు. కాటిపరనుండి యాభైమంది వ్యవసాయ కూలీస్త్రీలు అన్నంమూటలతో మధ్యలో ఊరేగింపులో కలిశారు.

ఊరేగింపు ఒక ప్రవాహంలాగా రైలుగేటుదగ్గరకొచ్చి ఆగింది. అపుడే పోతున్న ఎక్స్‌ప్రెస్‌లోని స్త్రీ పురుషులు ఊరేగింపుచూసి ఆనందంతో ఒక్కుమ్మడిగా చేయెత్తి జైకొట్టారు. బండిపోగానే ఊరేగింపు మరలసాగింది. ఇతర గ్రామాలనుండి వచ్చే స్త్రీలు నదిలోకి సెలయేళ్ళు కలసినట్లుగా అక్కడక్కడ ఊరేగింపులో కలుస్తున్నాయి. డాక్టర్ అచ్చమాంబ, ఉత్తర హిందూస్థానపు ముస్లింనారి హజరాబీగం యూరప్ స్త్రీ అయినా భారత స్వాతంత్ర్యంకోసం పోరాడే మెల్లీ షోలింగరు ఊరేగింపు ముందు నడుస్తుంటే ప్రజకు ఆనంద ఆశ్చర్యాలు కలిగాయి. సభాస్థలానికి జేరేటప్పటికి ఊరేగింపులో 2000 స్త్రీలకు పైగా ఉన్నారు.

జెండా ప్రతిష్ఠాపన

మహాసభ ప్రారంభమయింది. బహిరంగ సభకు పదిహేనువేల మంది హాజరయ్యారు.

కరతాళధ్వనుల మధ్య డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారు అధ్యక్షపీఠం అలంకరించారు.

స్వాతంత్రం - శాంతి - అభ్యుదయం గల మహిళా పతాకాన్ని శ్రీమతి మెల్లి షోలింగరు ఎగురవేసి జండా ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

ప్రారంభోపన్యాసం

మహాసభను డాక్టరు లక్ష్మి. ఎమ్ బి బి యస్. గారు (విశాఖపట్టణం) ప్రారంభించుతూ మహిళా ఉద్యమములోని ప్రధాన ఆశయంగాఉన్న స్వాతంత్ర్యాన్ని నిర్వచించి, మన ప్రజలు ముఖ్యంగా స్త్రీలు. ప్రరాయిప్రభుత్వం క్రింద ఏ విధంగా యమయాతనలుపడుతూ ఉంటే వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ప్రతివానికి తిండికి బట్టకూ, ఉండటానికి ఇంటికి కొదువుండకూడదన్నారు. అందరికీ ఉచితవిద్య, ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించాలని అన్నారు.

మన దేశంలో జమీందారుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా రైతాంగం పెట్టుబడిదారుల దోపిడీని ఎదుర్కొంటూ కార్మికవర్గం, సంస్థానాధీశుల నిరంకుశపాలనకు వ్యతిరేకిస్తూ సంస్థానప్రజలు జరిపే వీరోచిత పోరాటాలను విపులంగా వివరించి, ఆంధ్రలో విశాలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు.

అధ్యక్షోపన్యాసం

డా॥ అచ్చమాంబగారు తన అధ్యక్షోపన్యాసంలో వివిధ దేశాలలోని మహిళా వుద్యమాలను సింహావలోకనం చేశారు.

మనదేశంలో అఖిలభారత మహిళా సంఘం మొట్టమొదట జమిందార్ల భార్యలతోనూ, పెద్దపెద్ద వుద్యోగుల భార్యలతో ప్రారంభమై క్రమక్రమంగా మధ్యతరగతి స్త్రీలను ఆకర్షించి పెద్దఉద్యమంగా ఎలా తయారయిందో చెప్పారు.

స్వతంత్రం కొరకు జరిగిన వివిధ పోరాటాలలో పురుషులతోపాటు స్త్రీలు కూడా ఎలాపాల్గొన్నదీ, నేడు రైతాంగానికి. కార్మికవర్గానికిచెందిన స్త్రీలు వారి వర్గపోరాటాలలోపాల్గొంటున్న విషయం విశదీకరించి, నైజాంనాజీ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ధైర్యంగా పాల్గొన్న తెలంగాణా వీరవనితలకు జోహారులర్పించారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి ముచ్చటించుతూ ఇలా అన్నారు. "బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రను మనం గ్రహించాలి. దేశంలో మతకలహాలను రెచ్చగొట్టి. రాజుల, నవాబుల సాయంతో మరి కొంతకాలం తమ పరిపాలన సాగించ దలచారు. కాంగ్రెసు - లీగు మంత్రివర్గాలు ఆర్డినెన్సులద్వారా బ్రహ్మాండంగా పొంగిపొరలే ప్రజావెల్లువను అణచి సామ్రాజ్యవాదుల కుట్రలు సానుకూలపడేటట్లు వ్యవహరిస్తున్నారు. ఇది

(మా విలేఖరి)

చాల ప్రమాదకర విషయం. కాంగ్రెసు లీగు నాయకులు తమ పొరపాటును దిద్దుకొనేటట్లు ప్రజానీకం బలమైన వత్తిడి తీసుకొనివచ్చి అంతిమ పోరాటానికి అయత్తపడాలని" హెచ్చరించారు.

శ్రీమతి హజ్రాబేగం

అఖిల భారత మహిళాసంఘ కార్యవర్గసభ్యులు శ్రీమతి హజరాబేగం ప్రసంగిస్తూ ఇంత బ్రహ్మాండమైనసమీకరణకు అఖిల భారత మహిళాసంఘం తరఫున అభినందించారు. ఆంధ్రస్త్రీలలోనే గాక ఎంతో వెనకబడిన బొంబాయి రాష్ట్రంలో వార్లీ స్త్రీలలోనూ, హైదరాబాదు, కాశ్మీర్ సంస్థానాలలోనూ. పంజాబు ముస్లిం స్త్రీలలోనూ వచ్చిన నూతన జాగృతిని వివరించి మొత్తంమీద భారతదేశమంతటా స్త్రీలలో నూతనవెల్లువ వచ్చిందని చెప్పారు. ఉత్తర దేశంలో జరిగిన మతకలహాలను ఖండిస్తూ పురుషులతోపాటు స్త్రీలుకూడా స్వాతంత్ర్య ఉద్యమములో విరివిగా పాల్గొనవలసిందిగా కోరి ఉపన్యాసాన్ని ముగించారు.

ఆహ్వానసంఘాధ్యక్షురాలు శ్రీమతి మోటూరి ఉదయంగారి కృతజ్ఞతా వందనములతో సాయంత్రం మహాసభ ముగిసింది.

ప్రతినిధుల సమావేశం

15 వ తేదీన. 16 వ తేదీ ఉదయాన డాక్టరు అచ్చమాంబగారి అధ్యక్షతను ప్రతినిధుల సమావేశం జరిగింది. ఆంధ్రదేశంలో వివిధ జిల్లాలనుండి 450 ప్రతినిధులు హాజరయ్యారు.

కార్యదర్శిని రిపోర్టు

మొట్టమొదట రాష్ట్ర మహిళాసంఘ అర్గనైజింగు కమిటీ కార్యదర్శి శ్రీమతి మానికొండ సూర్యావతి నివేదిక సమర్పిస్తు పాతికవేల సభ్యత్వంతో మహిళాఉద్యమము ఏడు జిల్లాలలో క్రమపద్ధతితో పనిచేస్తుందని చెప్పారు. వివిధ జిల్లాసంఘాలు చేసిన కార్యకలాపాలు సమీక్షచేసి ఆంధ్రలో బలమైన మహిళా ఉద్యమము నిర్మించడానికి పునాదులు వేయవలసిందిగా ప్రతినిధులను కోరారు.

ప్రతినిధుల సమావేశంలో జిల్లాలలో మహిళావుద్యంలో పాల్గొనే వర్గాలేగాక-వృద్ధస్త్రీలుకూడా పాల్గొన్నారు. చర్చల్లో మద్రాసు ప్రభుత్వం జారీచేసిన నిరంకుశ ఆర్డినెన్సులను ఖండిస్తూ చాలమంది ప్రసంగించారు. పడుపువృత్తిని నిషేధించే విషయం, జమీందారీ విధానం రద్దు కావాలనే విషయం స్త్రీలకు సమాన హక్కుల విషయమై చర్చలు జరిగినప్పుడు చాలమంది పాల్గొనడమే కాకుండా. ప్రతినిధులూ, ప్రేక్షకులూ చాల శ్రద్ధతో విన్నారు.

తీర్మానాలు

ఈనాడు ప్రతి దేశంలోనూ సంఘాలలోనూ స్త్రీలూ, పురుషులూ సమానమన్న సూత్రాన్ని ఆమోదించినా మన న్యాయశాస్త్రం స్త్రీలకు పిత్రార్జితంలో హక్కు కల్పించక పోవడం శోచనీయమనియూ. వెంటనే కాంగ్రెసు మంత్రివర్గం పిత్రార్జితఆస్తిలోనూ, వారసత్వంగా సంక్రమించే యితర ఆస్తిలోను స్త్రీ పురుషులకు సమానహక్కును కల్పించే చట్టాన్ని వెంటనేతీసుకొని రావలసిందిగా కోరుతున్నారు.

ఇటీవల మద్రాసు ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సు పౌరహక్కుల సమూలంగా నాశనంచేసేవనియూ, అది ప్రజాస్వామిక సిద్ధాంతాలకూ, స్వాతంత్ర్య పోరాటానికి భంగకరమనియూ, కాబట్టి దానిని వెంటనే ఉపసంహరించుకొని అరెస్టుచేసిన ప్రజానాయకులను వెంటనే విడుదల చేయవలసిందని కోరుతూ తీర్మానించారు.

సోదర తెలంగాణా ప్రజలపై నైజాం ప్రభుత్వం జరిపే హింసాకాండను తీవ్రంగా ఖండిస్తూ పోరాటంలో మరణించిన తెలంగాణా వీరులకు జోహారు లర్పించారు.

సంయుక్తజాతి సమితికి భారత ప్రతినిధిగా వెళ్ళి భారతమహిళలంతా గర్వించదగ్గ పాత్ర నిర్వహించి. ప్రపంచ అభ్యుదయ కాముకుల మన్ననలను పొందిన శ్రీమతి విజయలక్ష్మిపండిట్‌కు తమ అభినందనాలను తెలిపారు.

మనసంఘంలో ఇంకా పడుపువృత్తి వుండటం. స్త్రీలందరికీ అవమానకరమైన పడుపు వృత్తిని నిషేధించుతూ, బీదప్రజలకు జీవనోపాధికల్పించవలసిందిగానూ. రైతాంగాన్ని అన్నివిధాలా పీల్చుకుతినే జమీందారీ విధానాన్ని వెంటనే రూపుమాపాలనీ. ఫ్యాక్టరీలలో కార్మికస్త్రీలకు తగినరక్షణ ఏర్పాటుచేయాలనీ. ప్రభుత్వ ఉద్యోగాలలో స్త్రీపురుషులకు వారివారి శక్తి,అర్హతలనుబట్టి సమాన అవకాశాలు కల్పించాలనీ. రాష్ట్రంలో బట్టలమిల్లులు విరివిగాస్థాపించి ప్రజలకు వెంటనే చౌకబట్ట అందజేయ వలసిందిగానూ, గ్రామగ్రామాన వైద్యశాలలను నిర్మించుతూ, వివిధస్త్రీలకు ప్రసూతి సౌకర్యాలు కలిగించవలసినదనియూ, బాల్య వివాహాలు నిషేధించుతూ చట్టాన్ని చేస్తూ దానిని కఠినంగా అమలు పరచవలసిందిగానూ, అంటరానితనాన్ని చట్టరీత్యా నిషేధించాలనియూ. బహుభార్యాత్వం నిషేధించుతూ విడాకుల హక్కును గుర్తించే చట్టం తీసుకొనిరావలయుననియూ, దేశముఖ చట్టాన్ని వ్యవసాయభూములకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

ప్రదర్శనశాల

మహాసభ సందర్భంలో ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. అందులో స్త్రీలకు సంబంధించిన ఆరోగ్యవిధులు, పిండోత్పత్తి, వివిధదశలు మొదలగు ప్రసూతి శాస్త్రవిషయాల సంబంధించిన బొమ్మలను ప్రదర్శించారు. వ్యవసాయశాఖవారు, వివిధ ధాన్యపువిత్తనాలు, రకరకాలపండ్లు, తేనెపట్లు, వ్యవసాయ పనిముట్లు ప్రదర్శించారు. ఇంకా సోవియట్ రష్యాలో బిడ్డల పెంపకం. వివిధ దేశాలలో విద్యాభివృద్ధులు మొదలగు ఎన్నో విషయాలను తెలిపే చిత్రాలను ప్రదర్శించారు. వేలకొలది స్త్రీలు ప్రదర్శనశాలను దర్శించారు.

శిశుప్రదర్శనం

మహాసభ సందర్భంలో ఆహ్వాన సంఘంవారు శిశుప్రదర్శనం కూడా ఏర్పాటుచేశారు. పాతికమంది బిడ్డల వరకు పోటీలో పాల్గొన్నారు బాగా పుష్టిగా ఆరోగ్యంగా ఉన్న బిడ్డలకు బహుమతులు పంచిపెట్టారు. గుడివాడ వాస్తవ్యులు శ్రీమతి తమ్మారెడ్డి కృష్ణవేణిగారి బిడ్డకు ప్రథమ బహుమతి వచ్చింది.

నూతన కార్యవర్గ ఎన్నిక

ప్రతినిధుల సమావేశంలో నూతన సంవత్సరానికి రాష్ట్ర మహిళా సంఘమునకు డాక్టరు అచ్చమాంబగారిని అధ్యక్షులుగాను, డాక్టరు జె. లక్ష్మి ఉపాధ్యక్షులుగాను. శ్రీమతి మానికొండ సూర్యావతిని ప్రధాన కార్యదర్శినిగాను, శ్రీమతులు మోటూరు ఉదయం. చంద్ర సావిత్రిగార్లు సహాయ కార్యదర్శులుగాను ఎన్నుకోబడ్డారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీమతులు పెల్లంకి అన్నపూర్ణమ్మ. టి రాజమ్మ. (కృష్ణాజిల్లా) మోటూరి శేషారత్నం, టి. సావిత్రి (గుంటూరు జిల్లా) గోకరాజు వెంకాయమ్మ. అన్నే అనసూయ (ప. గోదావరిజిల్లా) ఇనగంటి రామతులశమ్మ (తూ. గోదావరి) దిగుమర్తి స్వర్ణబాయి (చికాకోల్) పి. పద్మావతమ్మ (కర్నూలు) వరదూరి సూర్యాంబ (నెల్లూరు) గార్లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. ఇంకా నలుగురు సభ్యులను కో ఆప్టు చేసుకోడానికి కార్యవర్గానికి అధికారంయిచ్చారు.

వైజ్ఞానిక కార్యక్రమము

మహాసభ అనంతరం రాత్రికి వైజ్ఞానిక ప్రదర్శనాలు ఏర్పాటు చేయబడ్డాయి. 20 వేల మందికి పైగా వచ్చారు.

"మనది భారతదేశమమ్మా" అను పాటను శ్రీమతులు ఉదయం, పద్మావతి రాజమ్మగార్లు నృత్యంతో పాడారు. వేలకొలది సభికులు పరవశులయారు. ప్రసూతి నాటకం, ఉప్పుగుండూరు బాలసంఘం బుర్రకథ. కృష్ణాజిల్లా మహిళాదళం 'సీతారామరాజు బుర్రకథ'చెప్పారు శ్రీ పాటిబండ్ల రఘుపతిగారి కుమార్తె కథకురాలైన శ్రీమతి రాధకు ఒక సువర్ణపతకం బహూకరించారు.

ఆహ్వాన సంఘంవారు బుర్రకథ దళం ముగ్గురికి రాధ. రాజమ్మ. సరోజినీ గార్లకు మూడు వెండి పతకాలు వైజ్ఞానిక దళమంతటికి కలిపి ఒక వెండి కప్పును బహూకరించారు.

శ్రీ కర్రి సాంబమూర్తి (ఈమని) గారు వెండితో చేయబడిన జెండావ మహిళా దళానికి బహూకరించారు.

మహాసభ జయ జయ ధ్వానాలతో జయప్రదంగా ముగిసింది.

హెడ్మాష్టరు దుండగాలకు వ్యతిరేకంగా

సూర్యాపేట హైస్కూలు విద్యార్థుల సమ్మె

విద్యార్థి యూనియన్ ప్రకటన

సూర్యాపేట, ఫిబ్రవరి 15

సూర్యాపేట విద్యార్థి యూనియన్ ఈ క్రింది విజ్ఞప్తి చేస్తోంది.

విద్యార్థి, సోదరీ, సోదరులారా!

కరీంనగరు హైస్కూలునుండి తొలగించిన విద్యార్థులకు సానుభూతిగ మేము సమ్మె చేశాము. మాపై హెడ్మాష్టరు లాఠీచార్జీ చేయించాడు. ఐదుగురికి తీవ్రగాయాలు తగిలినవి. సూర్యాపేట ప్రజలు, కార్మికులు ఈ దౌర్జన్యవిధానాన్ని నిరసిస్తూ సమ్మెచేశారు. తత్ఫలితంగా మిలిటరీ పోలీసు వచ్చింది. కార్మికులు మిల్లులనుండి తొలగించబడ్డారు. పట్టణ ప్రజానాయకుల నరెస్టుచేశారు. 13 మంది విద్యార్థి నాయకులు స్కూలునుండి తొలగించబడ్డారు.

హైస్కూలును జైలుగా మార్చారు

ప్రభుత్వం 46 నవంబరులో నల్గొండజిల్లా యంతటా మిలిటరీ రిజర్వు పోలీసులచే కాల్పులు కాల్పించి, వందల మందిని అరెస్టుచేసి హైస్కూలులో త్రోసింది స్థలంచాలక. అందే అరెస్టులు ఎంత పెద్ద ఎత్తున జరిగినవో గుర్తించాలె. ఆస్కూలు ఖైదీలకు పాయిఖానాగాను, మాకు పాఠశాలగాను ఉపయోగించింది ప్రభుత్వం. కుక్రపరచని ఆగదులలో మేము, ఖైదీలు ఎంత హీనంగా నిర్బంధించబడినామో ఊహించండి.

విద్యార్థులపై నిర్బంధ విధానం పోలీసుల పెత్తనం

విద్యార్థులు పాఠ్య గ్రంథాలు తప్ప పత్రికలుగాని ఇతర పుస్తకాలుగాని చదవరాదు. ఊరేగింపులలో సభలలో పాల్గొనరాదు. విద్యార్థిహాస్టలు, ప్రభుత్వ హాస్టలు విద్యార్థులు ఒండొరులు మాట్లాడుకోగూడదు. ప్రభుత్వ హాస్టలు పెత్తనము పోలీసు మంతజింది. ఈయన విద్యార్థులను ప్రతిదినం బూతులుతిడుతూ బెత్తంతో కొడుతుంటాడు.

గత ఆరు సంవత్సరాలనుండి ప్రజాసహకారంతో నడుపుతున్న విద్యార్థి వసతి గృహాన్ని స్వాధీనపరచుకొన హెడ్మాష్టరు ప్రయత్నిస్తున్నాడు. కాని మా సర్వశక్తు లొడ్డి వసతి గృహాన్ని కాపాడుకుంటాం.

లంచాలకు, నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన

సమ్మె సందర్భపు లాఠీచార్జీలో తీవ్రంగా గాయపడిన ప్రతాపరెడ్డిని విద్యాధికారులకు తాను పంపే దొంగ రిపోర్టు కనుకూలంగా "క్రింద పడితే గాయపడ్డా"నని చెప్పమని బలవంత పెట్టాడు హెడ్మాష్టరు. కాని ధీరుడగు ప్రతాపరెడ్డి లొంగలేదు.

సమ్మె ముగియగానే ఆరు మాసముల పరీక్ష ప్రకటించారు హెడ్మాష్టరు. పరీక్షలో తప్పినవారంతా ఎన్నో తరగతి చదువుచున్నారో నెలకు అన్ని రూపాయలు ట్యూషన్ చదువవలెనని నిర్బంధించారు. చదువు చెప్పే టీచర్లు చదువు రాని విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకించారు; లంచగొండి ప్లానును భగ్నపరిచారు.

విద్యార్థులనుండి డబ్బు లాగాలని, స్కూలునుండి విద్యార్థుల తొలగించి పేదవారు, కష్టాలబండ్లు రూపాయలు లంచంగా తీసుకొని మళ్ళీ చేర్చుకుంటాడు. బీదవిద్యార్థుల వేతనాలనుకాజేసి దొంగలెక్కలు వ్రాస్తుంటాడు.

బుచ్చిరెడ్డియను విద్యార్థి జ్వరపడి సెలవు కోరితే జ్వరముతో బాధపడుతున్నప్పటికిని "నీవు విద్యార్థి యూనియన్‌ను నడుపుతున్నా"వని విపరీతంగా బాదాడు. పేరు తీసివేశాడు. జ్వరము తగ్గిన తర్వాత స్కూల్లో చేర్చుకొమ్మని కోరగా విద్యార్థి హాస్టలులో ఉండనని వ్రాసియిస్తే చేర్చుకుంటానన్నాడు. "నా జీవితం పాడైనా సరే, నా హాస్టలును వదల"నని బుచ్చిరెడ్డి తాను కట్టిన స్కూలు ఫీజును వాపసిమ్మన్నాడు. ఈ మాట విని, పిచ్చెత్తిన హెడ్మాష్టరు బుచ్చిరెడ్డిని బెత్తంతో పశువును కొట్టినట్లు కొట్టాడు. మంగారెడ్డి యను విద్యార్థి అనివార్య కార్యమువలన యింటికిపోయి రాగా పేరు తీసివేయబడింది. చేర్చుకొమ్మంటే "నీవు యూనియన్ నాయకుడివిగదూ!" అని హెడ్మాష్టరు బెత్తం చూపాడు.

ఆరు మాసాల పరీక్ష తరువాతనుండి ఒక్క పాఠముగూడా చెప్పబడలేదు కావున విద్యార్థులు ఖాస్గీలో ఇతర పంతుళ్ళవద్ద చదువనారంభించారు. అది తెలుసుకొని లంచగొండి హెడ్మాష్టరు "మీకు వచ్చే డబ్బులో సగం నాకిస్తేనే సరి, లేకున్న పై అధికారులకు రిపోర్టు చేస్తాన"ని పంతుళ్ళను బెదిరించాడు. పంతుళ్ళు చదువు చెప్పుట మానారు. కాని, లంచమిచ్చుట హీనమని నిరాకరించారు.

ఈ విధంగా మా విద్యను నష్టపరచి, తని విని ఎరుగని తొమ్మిది నెలల పరీక్ష తీసుకోబడునని ప్రకటించారు. విద్యార్థులు పరీక్షఫీజు కట్టలేము. పంతుళ్ళు, విద్యార్థులు ఐక్యంగా ఎదిరించుటవల్ల పరీక్ష ఆపవలసివచ్చింది.

విందులపై, విలాసాలపై గల భక్తి హైస్కూలుపై లేదు

హెడ్మాష్టరు, సూర్యాపేట తహశీల్దారుతో దేశముఖులతో దొరలకు విందుకు వెళ్ళుతాడు. 23-1-47 నాడు పైవారితోకలసి గుంపుల జమీందారు యిచ్చిన విందుకు వెళ్లాడు. ఇష్టం వచ్చినప్పుడల్లా యింటికి వెళ్ళుతాడు. స్కూలేమయినా సరే తాను చెప్పవలసిన జనరల్, ఇంగ్లీషు, హిస్టరీ, జాగ్రఫీ, ఉర్దూపాఠాలను చెప్పడు. ఎన్నడైనా వెళ్ళితే విద్యార్థుల భయపెట్టుటతో సరిపోతుంది.

విపరీతమైన వెట్టి, గంజాయి, జూదాలు

చప్రాసీలతో విపరీతముగా వెట్టి పనులు చేయించుకుంటాడు. వెట్టిచేయ నిరాకరిస్తే లేక సకాలమున జరుగక పోతే ఉద్యోగాలనుండి తొలగిస్తాడు. ఈ విధంగా మహమ్మదలీ, లచ్చయ్యగార్లు ఉద్యోగాలూడిపోయి బిచ్చమెత్తుకోవలసి వచ్చింది.

ఈయన పల్లమందు గంజాయిలతో మత్తెక్కి విద్యార్థుల కొడతాడు. రాత్రింబవళ్ళు జూదా లాడుతుంటాడు. దాగా మత్తెక్కి సోదాలపేరుతో రాత్రులందు విద్యార్థుల యిండ్లకు, పంతుళ్ళ యిండ్లకు పోయి, స్త్రీలతో దివాట్లు తింటూ సిగ్గు బిడియము లేక తిరుగుతుంటాడు.

హెడ్మాష్టరుపెట్టు నిర్బంధాలను నిరసిస్తూ ఆయనను తొలగించువరకు విద్యార్థులందరు ఐక్యముగా సమ్మె నడుపుటకు సిద్ధమైనారు. ఎన్నిత్యాగాలకైనా సిద్ధంగా నున్నారు. పంతుళ్ళు, చప్రాసీలు, హెడ్మాష్టరు నిరంకుశ చర్యలనుగూర్చి పై అధికారులకు దరఖాస్తులు పెట్టియున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం విద్యార్థుల యీ క్రిందకోర్కెల నంగీకరించి నిరంకుశ హెడ్మాష్టరు చర్యలవలన ఏర్పడిన అశాంతి, అన్యాయాలను నిర్బంధాలను విద్యాలోపమునుతొలగించి విద్యార్థులకు శాంతి, విద్యా సౌకర్యములను గలిగించునని తలంచుచున్నాము.

1. సూర్యాపేట హైస్కూలు ప్రధానోపాధ్యాయుని పదవినుండి వెంటనే తొలగించి, అతడు కావించిన దుండగాలగురించి విచారణచేయాలి.

2. సమ్మె సందర్భమున తొలగించబడిన విద్యార్థులను, తదితరులను వెంటనే పాఠశాలలో చేర్చుకోవాలి.

3. విద్యార్థులచే నడుపబడుతున్న హాస్టలుపై విషేధాలు వెంటనే ఉపసంహరించుకోవాలి.

4. విద్యార్థులపై మోపబడిన నిర్బంధ నిషేధాలన్నిటిని తొలగించాలి.

5. విద్యార్థియూనియన్ను గుర్తించాలి.

6. సమ్మె సందర్భమున అరెస్టు చేయబడిన ప్రజానాయకులను వదలిపెట్టాలె.

7. విద్యార్థులకు పంచదార, కిరోసిన్ తగినంత యిప్పించబడాలె.

8. పంతుళ్ళ, చప్రాసీలపై హెడ్మాష్టరు గావించిన అన్యాయ, అక్రమాలను విచారించాలె.

9. విద్యార్థి హాస్టలు కార్యదర్శియగు డా. శ్రీనివాసస్వామి, సహాయకార్యదర్శియగు బి. ధర్మభిక్షం, సభ్యులగు అనంతరావు వకీలు గార్లను వెంటనే విడుదలచేయాలి.

ప్రజలకు, ప్రజనాయకులకు, విద్యార్థులకు విజ్ఞప్తి

పై కోర్కెలు నెరవేరేవరకు మేము ఐక్యతతో ఎన్ని త్యాగాలకైనాచేసి విద్యార్థి హక్కులను కాపాడుకొరకు 1 ఫిబ్రవరినుండి సమ్మెచేయుటకు ప్రతిజ్ఞ పూనుచున్నాము. మాకు అన్నివిధముల ప్రజాసామాన్యము, విద్యార్థిలోకము మాన్యాయమైన కోర్కెలను ప్రభుత్వం అంగీకరించుటకై పెద్ద ఆందోళన చేస్తారని నమ్ముచున్నాము. పత్రికాధిపతులు ప్రజానాయకులు మా ఈ పోరాటాన్ని జయప్రదముగా నడుపుటకు తగు సహాయము చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాం.

కాంగ్రెసు, లీగు, కమ్యూనిస్టు విద్యార్థుల ఐక్య పోరాటం

సమ్మె జయప్రదంగా సాగుతోంది

సూర్యాపేట, ఫిబ్రవరి 20

ఫిబ్రవరి 15 నుండి సూర్యాపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు సమ్మె ఆరంభించారు. 15, 16, 17 ఫిబ్రవరి తేదీలలో చాల జయప్రదంగా సమ్మె కొనసాగింది. హిందూముస్లిం, భేదభావాలు పాటించక విద్యార్థులందరూ ఏకమై ఒక సమ్మె కమిటీని యెన్నుకున్నారు. ఆ కమిటీలో, కాంగ్రెసు, లీగు, కమ్యూనిస్టు విద్యార్థులు గలరు. విద్యార్థులలో వచ్చిన ఐక్యతను విచ్ఛిన్నం చేసి సమ్మెను భగ్నపరచుటకు, సూర్యాపేటలో కొందరు బురఖాకాంగ్రెసువదులు యత్నించుతున్నారు. కాని విద్యార్థులు వారి వలలో పడక, సమ్మెను సాగించడానికి ముందుకువస్తున్నారు. 15వ తేదీన విద్యార్థులు 300 మంది పెద్ద వూరేగింపు తీసినారు. వినాదాలతో పట్టణమంతా మారుమ్రోగింది. పట్టణ ప్రజలు గూడా విద్యార్థుల వెంట వూరేగింపులో పాల్గొన్నారు. స్కూలు ఉపాధ్యాయులు చప్రాసీలుకూడ సానుభూతి చూపినారు. 17వ తేదీన విద్యార్థులు చాల శాంతియుతంగా పికెటింగు చేశారు, సమ్మె జయప్రదంగా జరిగింది. ఈ పరిస్థితులు చూచి, హెడ్మాష్టరు, స్కూలుకు శలవు యిచ్చినట్లు ప్రకటించాడు.

నైజాంలో కొనుగోలు విధానం

ప్రభుత్వ దివాలాకోరుతనం

(మా విలేఖరి)

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి, 20

ఈమధ్య నైజాం రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కొందరు కొనుగోలు యేజంట్లను ప్రభుత్వం నవంబరు నెలలో నియమించింది. యీ యేజెంట్లు ఖమ్మంవచ్చి, వేరుశెనగ యెగుమతి పర్మిట్లకు తహతహపడుతున్న కొందరు వర్తకులను పిలిపించి ఒక పల్లా జొన్నలను కంట్రోలు రేటుకు తమకు సప్లయిచేస్తే మూడుబస్తాల వేరుశెనగపప్పు కలకత్తాకు ఎగుమతికి పర్మిట్లు యిప్పిస్తామని యేర్పాటు చేశారు. వేరుశెనగ యెగుమతులకు లంచాలు పెట్టినిదే పర్మిట్లు దొరకని వర్తకులు యీ అవకాశమును అదనుగా తీసుకొని గ్రామాలలో పాతజొన్నలను కొనడానికి ప్రారంభించారు. పల్లా జొన్నలను రు 22-8-0 మొదలు రు 44 ల వరకు కూడ ధరపెట్టి కొన్నారు. దీనివల్ల గ్రామాలలోవున్న నిల్వ ధాన్యం అంతా వీరి చేతుల్లోకి వెళ్ళిపోయింది. క్రొత్త పాత పంటలమధ్య గ్రామాలలో బీద జనం గింజలు దొరకక మలమల మాడవలసి వచ్చింది. కొన్ని గ్రామాలలో రు 13 మూడుశేర్లు జొన్నలు దొరకటం కూడ కష్టతరమైంది. యీ కొనుగోలు విధానంవల్ల పెద్దరైతులు, నిల్వవ్యాపారస్థులు బాగా లాభాలు గడించడమే కాకుండా, యింకా ధరలు పెరిగిపోతవని విపరీతంగా ప్రచారం చేశారు. ఇది బీదప్రజలలో మితిలేని ఆందోళనకు కారణం అయింది.

పై కొనుగోలు విధానం వెనకవున్న అసలు రహస్యం యేమిటంటే, ఒక బస్తా జొన్నలు కంట్రోలు రేటుకు సర్కారుకి యిచ్చినప్పటికి వర్తకునికి సగటున బస్తా 1కి రు 15 లు కంటె యెక్కువ నష్టం వుండదు. మూడు బస్తాలు వేరుశనగపప్పు కలకత్తాకు యెగుమతి పర్మిటు దొరికినందే రు 30 లు లాభంరావటం. అన్నమాట. వేరుశెనగ యెగుమతి వల్ల జొన్నలలో వచ్చిన నష్టము పోను రు 15 లు లాభం వర్తకులకు చేకూరుతుంది.

యీవిధంగా వాగన్లు యెగుమతివల్ల కొన్నివేల రూపాయలు లాభం కలుగ జేసింది.

గ్రామాలలోకొన్న జొన్నలు చాలక, వర్తకులు, పల్లెటూరి ప్రజలకొరకు యేర్పాటు చేయబడిన ఖమ్మం పట్టణంలోని డిపోలోని జొన్నలన్నియు తమ మనుషులపేర దొంగకూపన్లు (coupons) పుట్టించి కాజేశారు. యిది తెలుసుకున్న డిపోగుమాస్తాలు అడ్డగించితే వర్తకులు వారికికూడ లంచంయిచ్చి కట్టుకున్నారు. ఖమ్మండిపోలోవున్న 700పల్లాలు జొన్నలను ఈవిధంగా వర్తకులు గుంజేశారు. డిపోలోని గింజలను సాంతం వూడ్చివేయడంవల్ల, బీదప్రజలు, ఇటుగ్రామాలలోను, అటు పట్టణాలలోను తిండికి గింజలు దొరకక మాడార్చిపంతటి పని అయింది. సమయానికి క్రొత్త పంట అందుకోనట్లయితే, ప్రజలు తిండిలేక అలమటించిపోవలసి యుండేవారు.

గ్రామ అవసరాలు పోను సక్రమ పద్ధతిలో మిగులుధాన్యాన్ని కొనుగోలు చేయుటకు బదులు, ప్రభుత్వపు దివాలాకోరు కొనుగోలు విధానంద్వారా, కొన్నివేల పల్లాలు జొన్నలు ఖమ్మంతాలూకానుండి యితరజిల్లాలకు ఎగుమతి జేయబడ్డాయి.

బ్రిటిష్ సైన్యం మనదేశం వదలిపోదు

తెల్ల సైనికాధికారుల పన్నాగాలు

(ఎప్పుడో క్రిందటి సంవత్సరం అక్టోబరు 22వ తేదీనే భారత సర్వసైన్యాధిపతి ఆకిన్‌లెక్ "ఇక ముందుమంది సైనిక దళాలన్నీ భారతీయపరం చేస్తామని" డంబాలు కొట్టాడు. 'ఎప్పుడిదంతా జరుగుతుంది? సైన్యం భారతీయపరం అవడం ఎంతకాలం తీసుకొంటుందని' పత్రికా విలేఖరులు అడిగితే "నాకు తెలియదు. మరొకరికిమట్టుకు చెప్పడం ఎలాసాధ్యమవుతుంది," ఆకిన్‌లెక్ జవాబుచెప్పాడు.

కాని, ఇవ్వాళ విషయాలు పరిశీలిస్తే, వేరుగా కనబడుతూవుంది. సైనిక, నావిక, విమానదళాల నన్నిటినీ భారతీయమయం చేయడానికి కాగితంమీదమాత్రం పూర్తి ప్లానులున్నాయి. ఆ కాగితాలు ఒక ఆఫీసరుదగ్గర నుండి మరొక ఆఫీసరు దగ్గరకు మడిగుండంలా తిరుగుతున్నాయి. ఈ ప్లానులన్నీ చూస్తే మన భారత మిలిటరీ కేంద్ర కార్యాలయంవారు సైన్యాన్ని పూర్తిగా భారతీయపరం చేయడానికి ఎంతకాలం తీసుకుంటుందో, అది ఏ పద్ధతిలో చేస్తారో బోధపడుతూంది.

మన విమానదళాన్ని అభివృద్ధి పరచడంలో మిలిటరీ కేంద్ర కార్యాలయం వారు చేస్తున్న తెరవెనక భాగోతాన్ని బట్టబయలుచేస్తూ మా ప్రత్యేక విలేఖరి ఒక రిపోర్టు పంపించాడు.

ఈరిపోర్టు ప్రతిదేశభక్తుడూ శ్రద్ధగా చదువ వలసిన అవసరముంది. ఢిల్లీలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఎటువంటికుట్రలు పన్నుతున్నారో ఇది స్పష్టపరుస్తుంది. అధికారం అంతా అప్పజెప్పుతున్నామని కబుర్లు చెబుతూ, స్వాతంత్ర్యానికి అత్యవసరమైన సైన్యంపై ఆధిపత్యం విషయంలో ఎలా నాటకం ఆడుతున్నారో స్వాతంత్ర్య ప్రియులంతా గ్రహించాలి)

— సంపాదకుడు

★

విమాన ప్రధానకేంద్ర కార్యాలయంలో, రాయల్ ఇండియన్ విమానదళాన్ని అభివృద్ధి పరచడానికి వేసిన ప్లానులన్నీ మిలిటరీ ఆఫీసర్లు చర్చిస్తున్నారు. మన విమానదళాల్ని అతిత్వరితంగా భారతీయం చేయడానికే ఈ ప్లానులన్నీ అని బడాయికొడుతున్నారు.

భారతీయులను మాత్రం మినహాయించారు

కాని ఆచరణలో జరిగేది అది ఎంతమాత్రంకాదు. రాయల్ ఇండియన్ విమానదళంపుట్టినదగ్గరనుండీ, దానిలో బ్రిటిష్‌విమానదళ ఆఫీసర్ల ప్రాబల్యం ఉంటేటట్లు చాల జాగ్రత్తపడ్డారు. దానివలన మనవాళ్ళకు విమానాలను నడిపేశక్తి లభించినా, వాటిని తమ స్వాధీనంలో ఉంచుకోవడానికి తగిన నిపుణత్వము లేకపోయింది.

ఈ విధంగా విమానదళంలో మన భారతీయులకు పూర్తి తర్ఫీదు ఇవ్వకపోబట్టే, ఈరోజు తెల్లఆఫీసర్ల సాయంలేనిదే పని జరగదని సాకులుచెప్పుతున్నారు.

ఇప్పటికే మీచేతిలో 10 విమాన దళాలు ఉన్నాయని ఇంగ్లీషు ఆఫీసర్లు కల్లిబొల్లి కబుర్లు చెప్పుతున్నారు. కాని, తెల్లఆఫీసర్ల సహాయంలేకుండా, ఒక్కదళాన్ని నడపడానికి కూడా తగిన నిపుణత్వం మన భారతీయులకు లేదనే అందరికీ తెలిసిన విషయమే.

కుంటి సాకు

అందుకనే ఇంత తొందరలో విమానదళాన్ని జాతీయం చేయడం సాధ్యంకాదనీ, పూర్తి సామర్థ్యం సంపాదించడానికి చాల కాలం పడుతుందనీ సాకులు చెప్పుతున్నారు. దానికి కారణాలు యీ విధంగా చెప్పుతున్నారు.

● నిపుణత్వం సంపాదించడానికి ఒక్కొక్కరికి అయిదుసంవత్సరాలు పడుతుంది.

● కావలసినవారందరినీ ఒక్కసారి రిక్రూట్ చేసి తర్ఫీదు యివ్వడం సాధ్యపడదు. ఎందువల్లనంటే అందరినీ ఒక్కసారి తీసుకొంటేచాల సమస్యలు ఏర్పడతాయట. అందువల్ల ముఖాముఖీగా రిక్రూటు చేసుకోవాలి. ఇది ఎలా కాదన్నా మరొక అయిదు సంవత్సరాలు పడుతుంది.

సమర్థనీయమైన దళాన్ని నిర్మించాలంటే 'నాన్ కమీషన్డ్' ఆఫీసర్లు తగినంతమంది కావాలి. ఒక సర్కారు నాన్ కమీషన్డ్ ఆఫీసరు అవ్వాలంటే, ఆయనకు కనీసం అయిదేళ్ళ సర్వీసు ఉండాలి.

● మంది ఆఫీసరుగా తయారుకావాలంటే మరొక అయిదేళ్ళు పడుతుంది.

ఈ వ్యవహారమంతా చూస్తే, మన విమానదళం జాతీయం దాదాపు చేయాలంటేనే ఒక ఇరువైయేండ్లు పట్టేలాగా ఉంది.

ఈ ప్లానులన్నీ మొదలుపెట్టాలంటే త్రివిధాంగ ప్లానులు మొదలైనవి ప్రారంభించాలిగదా. అది మరికొంతకాలం తీసుకొంటుంది.

ఈవిధమైన అర్థంలేని చండాలపు వ్యవహారమంతా చేస్తూ — మేము జాతీయం చేస్తున్నామని డంబాలుకొట్టుతున్నారు. దీనినే 'ఆహా' అంటూ తాత్కాలిక ప్రభుత్వం ఆమోదించడం మరీ విచిత్రంగా ఉంది.

మన దేశంలో నూతన సైన్యాన్ని నిర్మించడం ఈ పద్ధతివల్లకాదు అనే విషయం ఇతరదేశ చరిత్రలు తెలిసిన ఎవరికైనా సులభంగా బోధపడుతుంది.

రెండో దశ

శాంతి సమయంలో మన దేశరక్షణకు ప్రథమశ్రేణికి చెందినవి 20 దళాలైనా కావాలని జనరల్ ఆకిన్‌లెక్ నిర్ణయం. కాని యిప్పుడుమనకు రాయల్ ఇండియన్ విమానదళాలు పది మాత్రమే ఉన్నాయి.

జనరల్ ఆకిన్‌లెక్ నిర్ణయం ప్రకారం మన విమానదళాలకు సాయం చేయడానికి బ్రిటిష్‌వాళ్ళు ఉండాలన్నమాట. దీని అర్థం ఇంకా కనీసం ఇరువదియేండ్లయినా ఇంగ్లీషువాళ్ళు సాయంచేయడానికి, అనే పేరుతో తిష్టవేస్తారు. ఇవంతాచూస్తే మిలిటరీ కార్యాలయం వారి 'ప్లానులు' సామ్రాజ్యవాదుల కుట్రలకు తగినట్లే వున్నాయి.

'వలంటీర్లు'

వైమానిక శాఖలో తగినంత అభిరుచి, శ్రద్ధాభిరుచిగలవాడు కావాలి. ఇదంతా వాళ్ళు చేయబోయే 'కార్యక్రమా'నికిది చాల అవసరం. అయితే వారి కార్యక్రమము పెద్ద యుద్ధాలలో పాల్గొనడంకాదు.

దేశంలోఉన్న అంతఃకలహాలమసర్దుబాటు చేయడం మాత్రమే.

ఈ విధంగా సోదర ప్రజలపై ఖూనీలు జరపడానికి యీ 'వాలంటీర్ల'కు ఉచితంగా కార్లనీ, పెద్దపెద్ద జీతాలనీ, బోనసనీ వివిధ సదుపాయాలతో ఆకర్షిస్తారు.

ఇంకా విచిత్రమేమంటే, బ్రిటిష్ రాయల్ వైమానికదళాన్ని తగ్గిస్తున్నామంటూ, ఒకవైపున ఇండియన్ దళాల్లో ఇంగ్లీషువాళ్ళని ఆఫీసర్లుగా నియమిస్తారు. ఈ విధంగా తెరచాటున సామ్రాజ్యవాదులు మనసైన్యంలో తమ మామూలు నాటకాన్ని సాగించుతూనే ఉంటారు.

రాజ్యాంగ నిర్మాణసభ స్వాతంత్ర్య అధికారాన్ని అప్పజెప్పడం — ఇవన్నీ బ్రిటిష్ సైనికాధికారులకు సంబంధించి నంతవరకు ఉత్తకబుర్లు వ్యవహారమే.

మేకతోలు తో

ఇకమీదట తోడేలు మేకతోలు కప్పుకొన్నట్లుగా, మనదేశ సైనికులకు తర్ఫీదు యిస్తున్నట్లు, సహాయం చేస్తున్నట్లు నటిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మనదేశంలో తిష్టవేస్తారు.

సైన్యాన్ని భారతీయ పరంచేస్తున్నామని కబుర్లు చెబుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు చేసేపనేదిది.

(పీపుల్స్‌ఏజ్ నుండి)

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్

(7వ పేజీ తరువాయి)

"వెంటనే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఒక సమావేశాన్ని ఏర్పరచి ఖచ్చితమైన ప్రణాళికను తయారుచెయ్యాలి. వానిని అమలుపరచాలి."

దొంగ కూలీలను ప్రభుత్వం సరఫరా చేయరాదు

ఎంప్లాయిమెంట్ ఎక్చేంజి సంస్థల నుండి దొంగకూలీలను సరఫరా చేయడం తప్పని, అందుకు ప్రభుత్వం అనుమతించడం తప్పని మరొక తీర్మానంలో వుంది.

భారతదేశంలో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడాలి

"కార్మికోద్యమంయొక్క పరమాదర్శం, భారతదేశంలో సోషలిస్టు ప్రభుత్వాన్ని స్థాపించడమే. ఇప్పుడు తాత్కాలికాదర్శం బ్రిటిష్ పాలననుండి విముక్తి పొందడమే. ఈ సంధి సమయంలో ప్రజాస్వామిక రాజ్యాంగ శాసనం తయారు చేయాలి. అలాంటి శాసనాన్ని వయోజన ఓటింగు హక్కుతో ఎన్నుకొనబడిన ప్రజాపరిషత్తు మాత్రమే తయారుచేయగలదు.

బ్రిటిష్ సేనలను వుపసంహరించడం, భారతదేశానికి సంపూర్ణస్వతంత్రం, సంస్థానాలను రద్దుపరచడం, భాషాప్రయుక్త రాష్ట్రాలకు స్వయంనిర్ణయ హక్కునివ్వడంపై భారత రాజ్యాంగ శాసనంలో అత్యవసరమైన ప్రధాన భాగాలుగా వుండాలి.

భూస్వామ్య విధానం పోవాలి

"జమీందార్, భూస్వామ్య విధానం అంతంకావాలి. బ్రిటిష్ పెట్టుబడితో ఏర్పడిన పరిశ్రమలన్నిటిని ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలి. ప్రధాన పరిశ్రమలను ప్రభుత్వపరం చేయాలి. పత్రికా, సభా, వాక్ స్వాతంత్ర్యాలకు హామీ ఇవ్వాలి. కార్మికులకు జీవితప్రమాణానికి తగిన జీతాలివ్వాలి. వారి సమ్మెహక్కుకు హామీ నివ్వాలి."

పోలీసు కాల్పుల ఖండన

"దేశమంతటా కార్మికులపై విపరీతంగా పోలీసు కాల్పులు సాగుతున్నవి. పౌరహక్కులను రద్దుపరచి నిర్బంధ విధానాన్ని రాష్ట్రప్రభుత్వాలు అమలు జరుపుతున్నవి. ఇలాంటి వాని విషయంలో నిష్పాక్షికమైన విచారణ జరపాలి. పౌరహక్కులనుపూర్తిగా పునరుద్ధరించాలి.

"సంస్థానాలలో నిర్బంధ విధానాన్ని రద్దుపరచి కార్మికుల కనీసహక్కులకు హామీ ఇవ్వాలి."

పంచవర్ష ప్రణాళికలోని లోపాలు

"కేంద్రప్రభుత్వం తయారుచేసిన పంచవర్ష ప్రణాళికలో చాల లోపాలున్నవి. అందులో జీతాలు ఏర్పరచాలి. పనిగంటలు నిర్ణయించాలి. తగిన గృహవసతిని కల్పించాలి. జబ్బుపడినప్పుడు వృద్ధాప్యం వచ్చినప్పుడు, కార్మికులకు రక్షణ కల్పించాలి. నిరుద్యోగ రక్షణకు ఏర్పాటుచెయ్యాలి.

మార్చి 18న కనీసకోర్కెల ప్రకటన

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఈ క్రింది తీర్మానాన్నికూడ ఆమోదించింది.

"ఇటీవల కార్మికులలో అప్రతిహతమైన సమైక్యత ఏర్పడింది. ఈ సమైక్యత కనీసపు కోర్కెలకై జరిగే సంయుక్త పోరాటంలో మరింత బలపడాలి. ఇందుకై మార్చి 18వ తేదీని 'కనీసపు కోర్కెల దినోత్సవం' జరపాలి. దేశమంతటా సభలు, ప్రదర్శనాలు జరపాలి. తీర్మానాలు చేయాలి.

"కార్మికుల కోర్కెలను బలపరచాలని ప్రజలకు నచ్చచెప్పాలి. భారత ప్రజానీకం ఆర్థిక, రాజకీయ స్వతంత్రానికై జరిపే పోరాటంలో కార్మిక పోరాటం ఒక భాగమని ప్రజలకు తెలియచెప్పాలి."

ఈ తీర్మానాన్ని బంకిం ముఖర్జీ ప్రతిపాదించాడు.

కార్మికుల జీతాలు నిర్ణయించాలి

ఈక్రింది తీర్మానాన్ని కాంగ్రెస్ సోషలిస్టు నాయకుడు శివనాథముఖర్జీ ప్రతిపాదించాడు.

"యుద్ధం వచ్చినప్పటినుంచి జీవిత ప్రమాణంతోను పాతజీతాలతోను పోల్చిచూస్తే నూటికి 20 నుండి 60 వంతులదాకా తగ్గిపోయాయి.

"కాబట్టి అన్నిపరిశ్రమలలోను కార్మికుల జీతాలను వెంటనే హెచ్చించాలి. కనీసం యుద్ధానికిముందు జీతాల రేట్లయినా ఉండేట్లు చేయాలి. అప్పటి జీవితప్రమాణంతో చూస్తే యుద్ధకాలానికి పూర్వపు జీతాలుకూడ చాల తక్కువగా ఉండేవి. ఇప్పటి జీవిత ప్రమాణానికి తగినట్లు జీతాలను నిర్ణయించాలి.

"ఇప్పుడు కేంద్రప్రభుత్వం తెస్తున్న కనీస వేతనాలబిల్లు చాల అసంపూర్ణమైనది. ఆ బిల్లు కొన్ని పరిశ్రమలకు, వృత్తులకు మాత్రమే అనువర్తిస్తుంది.

"కాబట్టి జీవిత ప్రమాణానికి తగినట్లు కనీస జీతాలను, అన్ని పరిశ్రమలలోను కార్మికులకు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఒక చట్టాన్ని చేయవలెనని కోరుతున్నాము."

ఎస్టేట్ లాండ్ రెవిన్యూ బిల్లు

(4వ పేజీ తరువాయి)

అంగీకరించక తప్పిందికాదు. కౌన్సిల్ సమావేశంలో ఆయన యిలా అన్నాడు. "అసలు వీళ్ళకు (జమీందార్లకు) ప్రతిఫలం యివ్వకూడదనే చెప్పవచ్చు. పన్నులు వసూలు పనికి పెట్టిన ఈ పెద్ద మనుష్యులు చేసిన దౌర్జన్యాలను విచారణ చేయడానికి పూనుకుంటే ఈ జమీందార్లలో ఒక్కడూ దాటిపోలేడు."

ఈ విధంగా అంగీకరించిగూడా "అయినా వారికి నష్టపరిహారం యివ్వాలనే అనుకున్నాం" అని మంత్రివర్గపు ప్రస్తుతపు దృక్పథాన్ని వెల్లడించారు.

జమీందార్లకు లొంగుబాటుచూపుతున్న యీ మంత్రివర్గపు నిర్ణయం ఇంతవరకు కాంగ్రెసు, రైతాంగం కలసి సాధించిన విజయాలకు తిలోదకాలు వదలుతోంది. భూమిపై సర్వహక్కులు రైతులవే అనే ప్రకాశం కమిటీ రిపోర్టు, దాన్ని అంగీకరిస్తూ శాసనసభ గావించిన తీర్మానం — వీటిని బుట్టదాఖలుజేస్తోంది. 1937 నుండి జమీందారీ విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెసు రైతుసంఘాలు సాగించిన జమీందారీ వ్యతిరేక ఉద్యమాన్ని సర్వనాశనంజేస్తోంది. ప్రజలు పారద్రోలిన జమిందారీ విధానానికి ఆశ్రయమిస్తోంది.

"ఆలస్యాదమృతం విషం"

జమీందార్లకు నష్టపరిహారం ఈయటముగాని, ఈ నష్టపరిహారాన్ని తేల్చాలనే సాకుతో ఈ దుష్టపద్ధతిని రద్దుచేయటాన్ని వాయిదా వేయటంగాని ప్రాణాంతకం. కాలయాపన జరిగిన కొద్దీ జమీందారీ దౌర్జన్యాలు మితిమీరుతున్నాయి. ఈ దుండగాలు పెచ్చుపెరిగిపోతున్నాయి. రైతాంగం వ్యవసాయ దుస్థితి పెరుగుతోంది. కరువుకాటకాలు అంతటా అలుముకుంటున్నాయి. చచ్చిపోయిన తర్వాత మనిషికి జరిగే ప్రేతకర్మ లెంత ఉపయోగమో, 'ఎస్టేటు లాండు రెవెన్యూబిల్లు' చట్టంజేసిన తరువాత జమీందారీ విధానాన్ని రద్దుచేయడానికి బిల్లు గావించడంగూడ అంతే. ఈలోపుగా జమీందార్లు రెండుచేతులా రైతాంగాన్ని దోచుకుని దేశాన్ని కరువుకాటకాలకు గురిజేసి, భస్మీపటలం జేస్తారు.

కాబట్టి, ఎట్టి నష్టపరిహారంలేకుండా వెంటనే జమీందారీ పద్ధతిని రద్దుజేసేందుకుగాను చట్టాన్ని చేయాలని రైతాంగమంతా ఆందోళనను తీవ్రపర్చాలి. జమిందారీ విధానాన్ని నిలబెట్టే ప్రస్తుతపు 'ఎస్టేటు ల్యాండు రెవెన్యూ బిల్లు'ను ఆవిధంగా సవరించి జమీందారీ రద్దుపై బిల్లును శాసనసభలో త్వరగా ప్రవేశపెట్టి చట్టంచేయాలనిమంత్రివర్గంపై తీవ్రమైన వత్తిడితేవాలి.

ఈలోగా యీక్రింది తక్షణ రైతాంగ రక్షణలకొరకు ప్రభుత్వం పూనుకోవాలి. జమీందారీ రైతులనుండి అతరాప్ రైతు వారీ రైతులనుండి వసూలుచేసే శిస్తుమాత్రమే జమీందార్లు వసూలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుచెయ్యాలి. బకాయిలుగాని, వాటికొరకు కోర్టులలో జరుపబడే దావాలు, పొందిన డిక్రీలు వగైరా అన్ని రద్దుచెయ్యాలి. జలాశయాలను ప్రభుత్వమే వశపరచుకుని వాటి మరమ్మతులు అభివృద్ధులు చేయాలి. బంజర్లను వెంటనే వ్యవసాయ కూలీలకు, అయిదు ఎకరాలలోపు పేదరైతులకు సాగుకు యివ్వాలి. జమీందారీ స్వంతకమతం భూములన్నింటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని వ్యవసాయ కూలీలకు పేదరైతాంగానికి రైతువారీ ప్రాంతాల భూమి శిస్తుపై సాగుకు యివ్వాలి. ఇంతకుముందు ఈ భూములను కౌలుకు జేస్తున్న రైతుల కౌళ్ళను నిలపాలి. జమీందారు అక్రమముగా తొలగించిన వారిని మరల ఆ భూములలో ప్రవేశపెట్టాలి. జమీందారీ పోరాటాలలో అరెస్టు చేయబడిన వారిని శిక్షించబడిన వారిని వెంటనే విడుదల గావించాలి. రైతులపైనున్న కేసులన్నింటిని ఎత్తివేసుకోవాలి. అడవుల సాముదాయక భూములపై జమీందార్లకున్న పెత్తనాన్ని తొలగించి గ్రామ పంచాయితీలకు వాటి పరిపాలనను అప్పగించాలి.

ఈ కోర్కెలకొరకు రైతాంగమంతా తీవ్రఆందోళన చేయాలని హెచ్చరిస్తున్నాం. ఈ సక్రమాందోళనకు జమిందారీవిధానం రద్దుగావాలని అభిలషిస్తున్న కాంగ్రెసు వాదులందరూ సహకారం చేయాలని విజ్ఞప్తి గావిస్తున్నాం.

అట్లీ ప్రకటన

(2వ పేజీ తరువాయి)

అట్లీ: "చర్చకు మాకేమీ అభ్యంతరంలేదు."

మరలచర్చిల్ లేచి వైస్రాయితొలగింపునుగురించి ప్రశ్నించాడు. దీనిపై అట్లీ కారణాలు చెప్ప నక్కరలేదన్నారు. సర్ ఆండర్సన్ ఎన్నో చిక్కులుండగా భారతదేశ అధికారం అప్పగించ వీలవుతుందా అని అడిగారు.

అట్లీ: ఇప్పుడు సందిగ్ధ స్థితి ఏర్పడిన మాట వాస్తవం. దీనిని తొలగించాలనే ఈ ప్రకటన చేశాం. కొందరు ఇలాగే కాలం సాగిస్తామని చూస్తున్నారు. మేమేదో నిర్ణీత చర్య జరపాలని చూస్తున్నాము. ఈ విషయం ప్రశ్నోత్తరాలలోకన్నా చర్చలోనే బాగా తేలుతుంది."

అట్లీ తటపటాయింపు

బ్లాక్‌బర్న్: అధికారాన్ని అప్పగింపటంతో రక్షణ బాధ్యతను పూర్తిగా వదలివేస్తారా?


అట్లీ: భారతీయులే వారి ప్రభుత్వానికి బాధ్యులు కావాలని మనము అంగీకరించాము. ఇలాంటి సందిగ్ధ స్థితిలో ఎన్నాళ్ళో వేచి వుండడంవలన ప్రయోజనం లేదు.

బట్లర్: జూన్ లోగానే శాసనాన్ని పార్లమెంటులో పెడతారా? ఈ సంవత్సరం మాత్రమే వ్యవధి చాలా? లేదా లొంగకున్నా సరే భారతదేశాన్ని అరాచకానికి అప్పగిస్తారా?

అట్లీ: అది మా ఉద్దేశంకాదు. ఇవన్నీ చర్చలో తేల్చడం మంచిదనుకుంటాను.

తర్వాతకూడ చర్చిల్ వైస్రాయి తొలగింపుపై పట్టుబట్టాడు. అట్లీ ఏమీ చెప్ప నిరాకరించాడు. ఈ సభకు లేబర్ మెంబరుగాని, ట్రేడ్‌యూనియన్ నాయకుడుగాని నియమించరాదా అని కమ్యూనిస్టు సభ్యుడు గలాచర్ అడగ్గా అట్లీ జవాబు చెప్పలేదు.

ప్రభువుల సభలో కూడ ఇదే ప్రకటనను చేశారు. ఢిల్లీనుండి ఈ ప్రకటన వెలువడింది.



శ్రీ ప్రకాశం. "మీరు తొలినుంచీ ప్రజాతంత్ర పద్ధతిని గట్టి పునాదిపై నిలిపేందుకు ప్రయత్నిస్తున్న గవర్నరని నేనూ నా సహచరులూ నిస్సందేహంగా భావిస్తున్నాము.
గవర్నరు నై: "ప్రధాని, అతని అనుచరులు నా మాటను శ్రద్ధతో విన్నారు. మంత్రివర్గం నన్ను తమలో ఒకనిగా చూస్తున్నారు." (జనవరి 29)

మద్రాసు మంత్రివర్గ సంక్షోభం

మద్రాసు, ఫిబ్రవరి 20

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంవారు చేసిన తీర్మానాన్ని ఖండిస్తూ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఈవిధంగాప్రకటించారు:

"ప్రకాశంగారిపై విశ్వాసం లేదంటూ తీర్మానంమీద సంతకాలు పెట్టినందుకై మద్రాసు కాంగ్రెసు ఎసెంబ్లీపార్టీ సభ్యులపై క్రమశిక్షణ చర్య తీసుకుంటామంటూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించడం ఆశ్చర్యకరం. ఈ బెదిరింపులకు ఎవ్వరూ లొంగరు. మద్రాసు కాంగ్రెస్ ఎసెంబ్లీపార్టీ సభ్యుల్ని అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నియమించింది అసభ్యులు వారియొక్క ఆజ్ఞలకు, వారి క్రమశిక్షణకు బద్ధులుగా వుంటారు అంతే."

పత్రికల్లో విమర్శించరాదు

తెన్నేటివారి ప్రకటన

శ్రీ అయ్యదేవరవారి ప్రకటనను ఖండిస్తూ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి తెన్నేటి విశ్వనాథంగారు ఈ విధముగా ప్రకటించారు.

"ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం ఎసెంబ్లీ సభ్యులపై చర్యతీసుకొనడానికి అధికారం లేదంటూ కాళేశ్వరరావుగారు పత్రికలకు ప్రకటనలిచ్చారు. న్యాయంచేత ఆయన ముందుగా రాష్ట్ర అధ్యక్షునికి ఈ విషయం తెలియచేయవలసింది. ఈ మధ్య ఈయనకు మాటిమాటికి పత్రికలలో ప్రకటనలివ్వడం మహా అలవాటయింది. ఇది పార్టీ నియమాలకు, బలానికి భంగకరమని ఆయనకు తెలియదా? నేడు అసెంబ్లీలో సభ్యులుగా వున్నవారిని ఎన్నికలకు ఆంధ్రరాష్ట్ర సంఘమే నిలబెట్టింది. అఖిల భారత పార్లమెంటరీ బోర్డుసని వారిని అంగీకరించడం వరకే. కాంగ్రెసు ప్రభుత్వాలను కాంగ్రెసు సభ్యులు పత్రికలలో విమర్శించకూడదని 1939 సం॥లో అఖిల భారత కాంగ్రెసుసంఘం తీర్మానించింది. అది గుర్తుంచుకోనండి.

ఇది వరకు కేంద్రశాసనసభ సభ్యులొకరిమీద క్రమశిక్షణచర్య తీసుకోమని హైకమాండును కోరినప్పుడు వారు అపని రాష్ట్రసంఘవారిదేనని చెప్పారు. అవిధంగా క్రమశిక్షణచర్య తీసుకొనే అధికారం రాష్ట్రసంఘానికి వుంది."

అసలు సమస్యను దాటవేస్తున్నారు

వరదాచారిగారి సమాధానము

మద్రాసు, ఫిబ్రవరి, 20

కాంగ్రెసు పార్టీలో ముఠాలున్నాయేమో విచారించాలంటూ మద్రాసు ప్రధాని ఒక ఉపసంఘాన్నివేస్తూ చేసిన ప్రకటనను ఎస్. వరదాచారి ఎమ్. ఎల్. ఏ. గారు విమర్శిస్తూ ఇలా వ్రాసారు.

"ఈవేళ చర్చించవలసిన విషయం పార్టీనాయకునిపై విశ్వాసరాహిత్య తీర్మానము. అంతేగాని ప్రకాశంగారు చెప్పినట్లు కాంగ్రెసులో ముఠాలున్నాయేమో తెలుసుకోవడంకాదు. ఎన్నికలయిన నాటి నుంచీ ముఠావుండి పనిచేస్తున్నాయని ఆయనే చెబుతున్నారు. అయితే ఇంతకాలం ఆయనేం చేశారు. ఆ సమస్య విశ్వాసరాహిత్య తీర్మానంతోనే ముందుకేల వచ్చింది? ఇది అసలు సమస్యను తప్పుదారికి ఈడవడం తప్ప వేరుకాదు"

కార్మిక పత్రికనుండి 3 వేల ధరావతు

గోల్డెన్‌రాక్, ఫిబ్రవరి 21

గోల్డెన్‌రాక్‌నుండి ఎస్. ఐ. రైల్వే లేబరు యూనియను తరపున ప్రకటించబడుతూన్న "తొళిలరసు" (కార్మిక రాజ్యం) అనే వారపత్రికలో నిషేధించదగిన వ్యాసాలు వ్రాసినారనే నేరంమోపి మద్రాసు ప్రభుత్వం 3 వేల రూపాయలు ధరావతు కట్టాలని అడిగింది.

సెప్టెంబరు 4 వ తేదీన మలబారు పోలీసులు గోల్డెన్‌రాక్ కార్మికులపై అత్యాచారాలు జరిపినప్పుడు ఈ పత్రిక కార్యాలయాన్ని విధ్వంసం చేశారు.

ప్రజా సేవకుల ప్రాణాలు కాపాడండి

కామ్రేడ్ జోషి విజ్ఞాపన

బొంబాయి, ఫిబ్రవరి 21

యు. పి. లోని సెక్రెటేరియట్ సంస్థానపు జైళ్ళలో అధికార్ల దుర్వ్యవహారానికి నిరసనగా నిరశనవ్రతం చేస్తూన్న 6 గురు ప్రజామండలి సేవకుల ప్రాణాలు కాపాడాలని అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ జోషీ, భారత రాజకీయ పార్టీలకు పార్టీ నాయకులకు ఈవిధంగా ఒక విజ్ఞాపన ప్రకటించారు.

"తమ్ము రాజకీయ ఖైదీలమాదిరిగా చూడాలని వారు కోరుతున్నారు. సంస్థానం వెలుపలినుండి లాయరును తెచ్చుకొని హైకోర్టుకు అప్పీలు చేసుకొనే అధికారం అడుగుతున్నారు. రాజకీయఖైదీలమాదిరిగా పుస్తకాలు, ఇంటర్వ్యూలు ఇవ్వాలన్నారు. ఈ సామాన్య కోర్కెలను నిరాకరించి అధికార్లు ఖైదీలను ఇబ్బందులపాల్జేస్తున్నారు. సంస్థానపు జైళ్ళ పరిస్థితులను గురించి వెంటనే విచారణ జరిపించాలి."

కాంగ్రెసు డిటెన్యూ విడుదల

మద్రాస్, ఫిబ్రవరి 21

మాయవరం రైతునాయకుడు, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ సభ్యుడు నైన జి. నారాయణస్వామి నాయుడుగారిని నేడు మద్రాసు పెనిటెన్షియరీ నుండి విడుదలచేశారు.

జనవరి 23 న ప్రజారక్షణ ఆర్డినెన్సు క్రింద అరెస్టుచేసి, డిటైన్ చేశారు. మాయావరంలో రైతుల తరపున పని చేయడమే ఈయనచేసిన అపరాధం.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram Bezwada.

END OF ISSUE